ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

శనివారం 13 జూన్ 2026 సంపుటి: 1 సంచిక: 1 పేజీలు 8 వెల: 4

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar Adilabad

మీనాక్షికి సుప్రీంలో

## దక్కని ఊరట

నామినేషన్ తిరస్కరణపై పిటిషన్ కొట్టివేత

ఎన్నికలయ్యాక హైకోర్టును ఆశ్రయించాలని సూచన




2

భారత నౌకలపై

## దాడులు ఇరాన్ పనే

ఒమన్ తీరంలో భారతీయులున్న నౌకలపై ఇటీవల దాడులు జరగడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. ఇరాన్ ఆ దాడులకు పాల్పడిందని ఆరోపించిన ఆయన.. అమెరికా బలగాలే వాటిని అడ్డుకున్నాయని చెప్పారు.



2

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

# పక్కా తెలంగాణ ద్రోహి

## తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు



- కెటిఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ
- తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు
- హిట్లర్ ఆదర్శమని ఎవరైనా చెబుతారా
- మీనాక్షి సీట్ చోరీకి బిజెపి కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ భేటీ

*తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు..పోవచ్చన్నారు. ఇందుకు పవన్ కల్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.*

- హైదరాబాద్, జూన్ 12 (సింగిడి)

ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలన్నారు. తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో

...మిగతా 2లో



యధాతథంగా సింగరేణి

## మెడికల్ బోర్డు

పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించండి

2

అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి

*సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.*

- హైదరాబాద్, జూన్ 12 (సింగిడి)

## సర్ ప్రక్రియ.. ఓ భూతం లాంటిది

చట్టం ముసుగులో దెబ్బకొట్టే యంత్రం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఎస్ఐఆర్ సర్ అనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు.

- ఖమ్మం, జూన్ 12 (సింగిడి)

2

ప్రజలు ఆమోదిస్తేనే

## పొలిటికల్ ఎంట్రీ

నటుడు రాఘవ లారెన్స్ పోస్ట్



ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తన రాజకీయ ప్రవేశంపై మరోమారు స్పష్టత ఇచ్చారు. ప్రజలు ఆమోదిస్తేనే తాను రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. ప్రజలు కాదంటే రాజకీయాలకు దూరంగా ఉంటానని అన్నారు. శుక్రవారం తన ఎక్స ఖాతాలో రాఘవ లారెన్స్ ఓ వీడియో పోస్టు చేశారు. ఆ వీడియోలో తన రాజకీయ భవిష్యత్ గురించి వివరించి చెప్పారు.

2

చెన్నై,జూన్12 (సింగిడి)



## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సదస్సులో శ్రీధర్ బాబు

2

తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ లాజిస్టిక్స డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స 2026' సదస్సుకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

- హైదరాబాద్, జూన్ 12 (సింగిడి)

రేవంత్ రెడ్డి నియంత పాలనకు

## రోజులు దగ్గర పడ్డాయి

ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం

కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు

ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం



రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు.

2

-కరీంనగర్,జూన్ 12 (సింగిడి)

మీనాక్షి వ్యవహారంపై

## సిట్ వేయగలరా?

ఉప్పందించిన కాంగ్రెస్ నేత ఎవరో గుర్తించండి

రేవంత్‌కే ఫ్యూచర్ లేదు.. ఇక ఫ్యూచర్ సిటీ ఎక్కడ

మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్, జూన్12 (సింగిడి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుండా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో

...మిగతా 2లో



ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు

## కొత్త దిశ

ప్రజలు అధికారంతో పాటు.. అతి పెద్ద బాధ్యత అప్పగించారు

- గ్రామాల అభివృద్ధితోనే దేశం బలపడుతుంది
- సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం కావడం మేలు
- సమిష్టి కృషితోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం
- యువత ఆశయాలు, అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి
- రెండేళ్ల విజయోత్సవంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

2

తిరుగుబాటు ఎంపిల

## కొత్త ఎత్తుగడ

తమదే అసలైన టిఎంసిగా వాదన


స్పీకర్ ఓంబిర్లాను కలిసి వివరించేందకు సన్నద్ధం



తృణమూల్ కాంగ్రెస్ లో తలెత్తిన సంక్షోభం పతాక స్థాయికి చేరుతున్నాయి. తమదే అసలైన టిఎంసి అని తిరుగుబాటు దారులు ప్రకటించే సంకేతాలు కనిపిస్తున్నాయి. పార్టీ అధినాయకత్వంపై అసంతృప్తితో రగులుతున్న తిరుగుబాటు ఎంపీలు తమదే 'నిజమైన టీఎంసీ' పార్లమెంటరీ గ్రూప్ అని క్లెయిమ్ చేసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు.

2

- న్యూఢిల్లీ, జూన్12 (సింగిడి)



స్వర్ణాంధ్రే శ్వాసగా

## పాలన సాగిస్తున్నాం

సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి

- ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం
- తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదు
- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చిన కేంద్రం
- పోలవరం, అమరావతి,రైల్వేజోన్ తదితర ప్రాజెక్టులకు చేయూత
- జగన్ విధ్వంసంతో రాష్ట్రం అధోగతి పాలయ్యింది
- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమంపై చంద్రబాబు

స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నామని తెలిపారు. సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి.. ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని అన్నారు.

- తిరుపతి, జూన్ 12 (సింగిడి)

2



## రప్పా..రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు

రెడ్ బుక్ తనపని తను చేసుకుంటూ పోతుంది

రాయలసీమను రాయల్ సీమగా మార్చాం

మనది గూగుల్ అయితే.. వారిది గొడ్డలి

# మీనాక్షి వ్యవహారంపై సిట్ వేయగలరా?

మొదటి పేజీ తరువాయి

మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు. మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక షీప్' ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు మీనాక్షి నటరాజన్ అంటే పడని వారే ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినందనలు. షబ్బీర్ అలీ ఇప్పటికైనా ఉన్న వాస్తవాన్ని ప్రజల ముందు గట్టిగా



చెప్పారు. అసలు గతంలో పీసీసీ పదవిని పైసలకు అమ్ముకున్నది కాంగ్రెస్ పార్టీనే కదా! ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవిని కూడా డబ్బులకే అమ్ముకున్నదని ఆరోపించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి కూడా డబ్బులు పెట్టి పదవి కొనుక్కున్న వ్యక్తే కదా! రేవంత్ రెడ్డి పేమెంట్ కోటా సీటు అన్న విషయం అందరికీ తెలుసు. ప్రతి నెలా డబ్బుల మూట పంపితేనే ఆయన పదవి ఉంటుంది. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు, రెన్యూవల్ సీఎం అని అందరికీ తెలుసు. కాబట్టి, షబ్బీర్ అలీ చెప్పిన మాటలు ముమ్మాటికీ వాస్తవమన్నారు. ఎయిర్ పోర్టు మెట్రో పూర్తయితే ఇంత ట్రాఫిక ఉండదు, కానీ ఆ ప్రాజెక్టు రేవంత్ రెడ్డి ఆపేశాడని ఆరోపించారు. ఉన్న నగరాన్ని గాలికి వదిలేసి ఫ్యూచర్ సిటీ అనడం ఏంటి సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ అని ఊహల్లో బతుకుతున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను మరింతగా అభివృద్ధి చేస్తే సరిపోతుందన్నారు. రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనతో రాష్ట్రం 40 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి ఒక్క వర్షానికే నగరం చెరువులను తలపించిందన్నారు. దీనికి రేవంత్ రెడ్డి చేతకానితనమే కారణమన్నారు. ఎక్కడో ఒకచోటు ఒకటి రెండు చెరువులు బాగు చేసి గొప్పలు చెప్పుకుంటున్నరు. కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వందల చెరువులను సుందరీకరించామని గుర్తు చేశారు. ఇకనైనా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. జులైలో కేంద్రం మళ్లీ డీలిమిటేషన్ బిల్లు తెస్తుందని మాకు సమాచారం ఉందన్నారు. దేశం మొత్తం కాకున్నా.. తెలంగాణ, ఏపీలో నియోజకవర్గాల సంఖ్య పెంచాలన్నారు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి. డీలిమిటేషన్లో దక్షిణాదికి ఉన్న 24 శాతం వాటా తగ్గితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలను శిక్షిస్తామంటే ఎలా దేశాభివృద్ధికి దోహదపడే రాష్ట్రాలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.

## రప్పా..రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదు

**తిరుపతి, జూన్ 12 (సింగిడి)**

కూటమి పాలనలో జేసీబీలు, దాడులు, హత్యలు, బూతులు లేవని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ నమ్మకం, సంక్షేమంపై తిరుపతి దామినీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాటి సీఎంను హెచ్చరించామని.. దేవుడితో పెట్టుకుంటే పరిస్థితి ఏంటో ఇవాళ అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాయలసీమ అంటే ఎన్టీఆర్‌కు చాలా ప్రేమ అని తెలిపారు. నాడు కరువు వస్తే జోలె పట్టుకుని సీమ ప్రజలను ఆదుకున్నారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. రాయలసీమను రాయల్‌సీమగా మార్చామని మంత్రి చెప్పారు. రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి సీబీఎన్ అని కొనియాడారు. గొడ్డలి పార్టీ అరాచక పాలన చూశామన్నారు. టీడీపీ జెండా లేకుండా చేస్తామని నాడు వైసీపీ నేతలు ప్రగల్భాలు పలికారని.. ఇవాళ ప్రజలే వైసీపీ జెండా పీకేసి టీమ్ 11 తీర్పు ఇచ్చారని సెటైర్ విసిరారు. వైసీపీ అరాచకాలు చూస్తూ ఊరుకోమని.. రెడ్‌బుక దాని పని అది చేసుకుంటూపోతుందని స్పష్టం చేశారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. 'మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. మనది ఫైటర్‌జెట్.. వాళ్లది ఫ్యాక్షన్. మనది కియా.. వాళ్లది కిడ్నాప్. మనది క్రెడిబిలిటీ.. వాళ్లది క్రిమినాలిటీ' అంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. 'ఎక్కడ నెగ్గాలో, ఎక్కడ తగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ అన్న' అని పేర్కొన్నారు. తనకు సొంత అన్న లేని లోటును పవన్ అన్న తీర్చారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంతో పోలిస్తే పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. 'ఇప్పుడు ఏపీలో బూతులు లేవు, జేసీబీలు లేవు. అక్రమాలు, దౌర్జన్యాలు కనిపించడం లేదు. ప్రజలకు రెండేళ్లుగా స్వాతంత్య లభించింది' అని పేర్కొన్నారు. గతంలో తాను చేపట్టిన పాదయాత్రలో దేవుడితో పెట్టుకోవద్దు అని చెప్పానని, ఆ మాటలను పట్టించుకోకుండా వ్యవహరించిన వారి పరిస్థితి ఇప్పుడు అందరికీ కనిపిస్తోందని మంత్రి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని భారత క్రికెట్ స్టార్ విరాట్ కోహ్లీతో పోల్చిన లోకేష్.. ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. వైసీపీ నాయకత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన లోకేష్.. 'టీడీపీ జెండా లేకుండా చేస్తామని చెప్పారు. కానీ ప్రజలే వారి జెండాను పీకేశారు' అని అన్నారు. ప్రస్తుతం కొందరు 'రప్పారప్పా' అంటూ హెచ్చరికలు చేస్తున్నారని.. అయితే తాము చూస్తూ కూర్చోమన్నారు. రెడ్ బుక తన పని తాను చేసుకుంటూ పోతుందని హెచ్చరించారు. అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి మధ్య తేడాను వివరిస్తూ నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జగన్ అంటే జెన్-జీ కాదు, జగన్ అంటే గొడ్డలి' అంటూ ఎద్దేవా చేశారు. జగన్‌కు క్రెడిట్ తీసుకునే అలవాటు ఉందని ఆరోపించిన లోకేష్.. 'రానున్న రోజుల్లో స్వాతంత్యాన్ని కూడా మా తాత తెచ్చాడని జగన్ చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు' అని వ్యాఖ్యానించారు. దేశానికి వచ్చే ప్రతి రూ.100 పెట్టుబడుల్లో రూ.25 ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం పెరిగిందని లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

## యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శనివారం మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి

కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరామహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరాఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డును కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే అయనను కలిసినట్లు తెలిసింది.

## రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

తెలంగాణలో కూడా అదే జరగబోతోందని అన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. . సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండోసారి మూడు ఎకరాలకు, మూడోసారి రెండెకరాలకే ఇచ్చారు. మొత్తం రూ.20వేల కోట్లు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని చెబుతున్నారు. కేసీఆర్ క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చారు. 45 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గతంలో సిద్దిపేటలో సీఎం రేవంత్ ప్రకటించారు. 65 రోజులు పూర్తయినా ఇంకా పడలేదు. దేశవ్యాప్తంగా ప్రశంసలందుకున్న రైతు బీమా పథకం కూడా బంద్ అయింది. ఎల్ఐసీకి ప్రభుత్వం ప్రీమియం చెల్లించక పోవడంతో ఆ పథకం నిలిచి పోయింది. రైతు చనిపోతే ఆ కుటుంబానికి అందాల్సిన బీమా కూడా రావడం లేదు. ఎరువులకూ ఇబ్బందులు తప్పడం లేదు. వడ్లు, మక్కలు విక్రయానికి రైతులు పడిగాపులు కాశారు. సంచులు చెదలు పట్టినా వడ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత కరెంటూ పోయింది. కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారు. రైతులు ఆ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ.2,500, రూ.4వేల చొప్పున పింఛను ఇవ్వడం లేదు. ప్రభుత్వ సొమ్ము రూ.100 కోట్లతో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మించుకున్నారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ సోకులకు నిధులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, రైతుబీమాకు ఉండవా రైతులకు డబ్బు ఇచ్చేందుకు రేవంత్‌కు మనసు రావడం లేదు. ఆయనకు అధికారం మత్తెక్కింది. హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు.

## భారత నౌకలపై దాడులు ఇరాన్ పనే

భారత నౌకలపై దాడులు ఏమాత్రం సమర్థనీయం కాదంటూ ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. మరోవైపు, అమెరికాతో ఒప్పందం కుదిరిందని ఇరాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ నేతలకు నిజాయతీ లేదని, వాళ్లతో మంచి ఒప్పందం కష్టమేనన్నారు. ఆ దేశం వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. ఇదిలాఉంటే, ఒమన్ తీరంలో భారతీయులున్న నౌకలపై గత నాలుగు రోజుల్లో మూడు సార్లు దాడులు జరగ్గా.. ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

**న్యూఢిల్లీ, జూన్ 11 (సింగిడి)**

రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన ఆమె నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ కొనసాగుతు న్నందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేస్తూ, మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసుపై కీలక విచారణ జరిపింది. మీనాక్షి నటరాజన్ తరఫున కోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక మను సింఘ్వీ బలమైన వాదనలు వినిపించారు. ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఒక ప్రైవేట్ ఫిర్యాదుకు సంబంధించిన అంశాన్ని కోర్టు ఇంకా పరిగణనలోకి కూడా తీసుకోలేదని సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ వ్యవహారంలో కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని, అలాంటప్పుడు క్రిమినల్ కేసుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఆయన వాదించారు. రిటర్నింగ్ అధికారి చట్ట విరుద్ధంగా, అత్యంత ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్‌ను తిరస్కరించారని కోర్టుకు విన్నవించారు. అయితే, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మైలురాయి లాంటి తీర్పులను ఉటంకించిన ధర్మాసనం, ఎన్నికల ప్రక్రియ మధ్యలో కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చి చెప్పింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై ఇప్పుడు స్టే ఇవ్వలేమని, బాధితులు ఎన్నికల అనంతరం తగిన హైకోర్టును ఆశ్రయించడమే ఏకైక మార్గమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో మీనాక్షి నటరాజన్‌కు ప్రస్తుతానికి న్యాయపరమైన ఉపశమనం లభించనట్లయింది.

## ప్రజలు ఆమోదిస్తేనే పొలిటికల్ ఎంట్రీ

తుది నిర్ణయాన్ని ప్రజలకే వదిలేశారు. పొలిటికల్ ఎంట్రీపై త్వరలో ప్రకటన చేస్తానని చెప్పారు. లారెన్స్ తన పోస్టులో.. 'ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా.. మీ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించండి. ఈ వీడియో చూసిన తర్వాత, దయచేసి మీ సలహాలను, మార్గదర్శకత్వాన్ని కామెంట్స్ రూపంలో పంచుకోండి. మీరు 'వద్దు' అని చెబితే.. నేను రాజకీయాల్లోకి రాను. సమాజానికి నా నిస్వార్థ సేవను ఇలాగే కొనసాగిస్తాను. కానీ మీరు 'అవును' అని చెబితే.. మీ అందరి ఆశీస్సులతో ఈ రాజకీయ ప్రయాణాన్ని ఎప్పుడు, ఎవరితో కలిసి ప్రారంభించాలో నిర్ణయించుకుంటాను' అని పేర్కొన్నారు.

## సర్ ప్రక్రియ.. ఓ భూతం లాంటిది

అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ది పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు. తెలంగాణాలో ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమందరం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎల్ఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

## స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నాం

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసు, ఆసుపత్రులను కూడా తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కేంద్రమంత్రులు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించిందని చెప్పుకొచ్చారు. అమరావతి, పోలవరం, రైల్వే జోన్ అంశాల్లో కేంద్ర సహకారం దక్కిందన్నారు. అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎక్కడా లేనివిధంగా ఏపీలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని చెప్పారు. 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశామని, ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తున్నామన్నారు. రైతులు, గీత కార్మికులు, వడ్డెర్లు, చేనేతలు సహా అన్ని వర్గాలను ఆదుకున్నామని తెలిపారు. పి4 ప్రయోగంతో ఆర్థిక అసమానతలను తగ్గించామన్నారు. నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా.. రెండేళ్లయింది. రాష్ట్రాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విభజన వల్ల కొంత నష్టపోతే.. గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు.. రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చాం. ఈ ఏడాది కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి.. శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతాం. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం అన్నారు.

## తిరుగుబాటు ఎంపిల కొత్త ఎత్తుగడ

ఈ మేరకు లోకసేభ స్పీకర్ ఓం బిర్లాను కలుసుకోనున్నారు. ఈ విషయాన్ని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా ధృవీకరించారు. ఇప్పటికే తమ గ్రూపు స్పీకర్‌కు ఒక రిప్రజెంటేషన్ సమర్పించిందని, తమను 'రియల్ టీఎంసీ' పార్లమెంటు గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు ఈనెల 15న మరోసారి కలుసుకోనున్నామని రెబల్ ఎంపీ జగదీష్ చంద్ర బర్మా బసునియా తెలిపారు. ప్రత్యేక పార్లమెంటరీ గ్రూపు ఏర్పాటుకు, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకు మద్దతించేందుకు రెబల్ ఎంపీలు పట్టుదలగా ఉండగా, వారికి మద్దతిస్తున్న వారిలో బసునియా ఉన్నారు. ఆయన కూచ్ బెహర్ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ ఎంపీలను ఫిరాయింపులకు కొందరు ప్రోత్సహిస్తున్నారంటూ టీఎంసీ ఎంపీ కీర్తి అజాద్ చేసిన ఆరోపణలను బసునియా తోసిపుచ్చారు. ఆయన అబద్ధలాకోరు అనీ, ఆ విధంగా చెప్పడం సరికాదని అన్నారు. తాము 19 మంది ఎంపీలమనీ, ఆయన కూడా ఒక ఎంపీయేనని, ఇలాంటి ఆరోపణలు చేయడం మంచిదికాదని చెప్పారు. తిరుగుబాటు ఎంపీలకు కకోలీ ఘోష్ దస్తిదార్ నాయకత్వం వహిస్తున్నారు. లోకసేభలోని 20 మంది టీఎంసీ ఎంపీలు ఎన్డీయేకు మద్దతిస్తున్నట్టుగా ఆమె ఇటీవల ప్రకటించారు. ఈ గ్రూపులో శతాబ్దీ రారు, యూసుఫ్ పఠాన్, సయోనీ ఘోష్, శత్రుఘ్నసిన్హా తదితర ఎంపీలు ఉన్నారు.

## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

లాజిస్టిక్స రంగంలో భవిష్యత్ అవకాశాలపై సదస్సు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో కీలక రంగంగా లాజిస్టిక్సను ప్రభుత్వం గుర్తించిందన్నారు. లాజిస్టిక్స పాలసీ 2.0 ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మెగా మల్టీ మోడల్ లాజిస్టిక పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. బాండెడ్ వేర్ హౌజింగ్ లాజిస్టిక పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్స రంగానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడంపైనా ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశ

**ప్రజలు అధికారంతో పాటు..**
**అతి పెద్ద బాధ్యత అప్పగించారు**
**గ్రామాల అభివృద్ధితోనే దేశం బలపడుతుంది**
**సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారం కావడం మేలు**
**సమిష్టి కృషితోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం**
**యువత ఆశయాలు, అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి**
**రెండేళ్ల విజయోత్సవంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**



**తిరుపతి, జూన్ 12 (సింగిడి)**

ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలేనని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారని చెప్పారు. ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమిష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు. గ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్.. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరి భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు గ్రామ పంచాయతీల స్థాయిలోనే జరగాలని అన్నారు. గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలు మండల, జిల్లా లేదా ఎమ్మెల్యే స్థాయికి వెళ్లకుండా స్థానికంగానే పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రతి చిన్న సమస్య కూడా ఎమ్మెల్యేల వద్దకు వెళ్తోందని, రాష్ట్రంలో ఉన్న వందలాది స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలను బలహీనపరిచి, మొత్తం వ్యవస్థను ఎమ్మెల్యేల చుట్టూ కేంద్రీకరించడం సరికాదన్నారు. వ్యవస్థలు బలహీనపడితే కులాలు, ప్రాంతీయ భావాలు బలపడతాయని హెచ్చరించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమిష్టి ప్రయత్నాలు ఫలించాయని పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చిందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని అన్నారు. ప్రజలు మౌనంగా ఉన్నా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024 ఎన్నికలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితమని పవన్ అభిప్రాయపడ్డారు. అధికారం పంచుకోవడం కోసం కాకుండా బాధ్యతను పంచుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగానే గ్రామ స్వరాజ్యం, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ కేవలం 21 సీట్లకే పరిమితమైందంటూ విమర్శలు చేశారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ రోజు తాము చేసిన రాజకీయ త్యాగమే కూటమి విజయానికి పునాది అయిందని అన్నారు. తెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలంటే కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలని సూచించారు. గ్రామాలకు నిర్ణయాధికారం, బాధ్యతలు పూర్తిస్థాయిలో చేరాయా అనే అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించినప్పుడు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి, జాతీయ పండుగలు నిర్వహించడానికి కూడా నిధులు లేవని అధికారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితిని 'బ్రోకెన్ గవర్నెన్స్'గా అభివర్ణించారు. గ్రామాల్లో రోడ్లు ఎక్కడ వేయాలి ఎవరికి ఇళ్లు అవసరం వంటి నిర్ణయాలు కార్యాలయాల్లో కాకుండా ప్రజల మధ్య గ్రామసభల్లో తీసుకోవాలని పవన్ పేర్కొన్నారు. గ్రామసభలు బలపడితే సర్పంచ్‌లు బలపడతారని, అప్పుడు ఎమ్మెల్యేలు స్థానిక సమస్యల కంటే యువత భవిష్యత్తు, పరిశ్రమలు, అభివృద్ధి వంటి పెద్ద అంశాలపై దృష్టి సారించగలరని అన్నారు. ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీలే అతిపెద్ద విశ్వవిద్యాలయాలని పేర్కొన్న ఆయన, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజకీయ ప్రస్థానం కూడా గ్రామస్థాయి నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. గత రెండేళ్లలో రాజకీయ స్థిరత్వం సాధించడంతో పాటు గ్రామాల వరకు ప్రజాస్వామ్యాన్ని తీసుకెళ్లామని చెప్పారు.

వేప ఆకులే కాదు.. వేప పండుతోనూ

# బోలెడు లాభాలు!

దీని ఔషధ గుణాలు తెలిస్తే అస్సలు వదలరు!

మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే కాలానుగుణ వ్యాధులను అడ్డుకోవడానికి , శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి వేప పండు ఒక సహజసిద్ధమైన వరంలా పనిచేస్తుంది.ఆయుర్వేదంలో దీనిని సరైన మోతాదులో ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడటమే కాకుండా శరీరం పూర్తిగా శుద్ధి అవుతుంది. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండును క్రమం తప్పకుండా పరిమిత పరిమాణంలో తీసుకోవడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం.



ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ – రోగనిరోధక శక్తి పెంపు వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండులో శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ గుణాలు నిండి ఉంటాయి. ఇవి శరీరంలో చేరే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్ , ఫంగస్ ప్రభావాలను సమర్థవంతంగా అడ్డుకుంటాయి. అలాగే ఇందులోని యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇది శరీర సహజ రోగనిరోధక శక్తిని పసందుగా పెంచి, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది . కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి వేప పండు ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం తెలుస్తోంది. దీనిని నియమితంగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. ఇది సాధారణ కడుపు నొప్పులు, గ్యాస్ , కడుపులోని నులిపురుగుల సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా, ఇది కాలేయం , రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియను (Detoxification) మరింత వేగవంతం చేస్తుంది.

**చర్మ సంరక్షణలో అత్యంత అద్భుతం**



ఆయుర్వేద చికిత్సలలో చర్మ వ్యాధుల నివారణకు వేప పండును , దాని గింజల నుండి తీసే నూనెను ఎక్కువగా ఉపయోగిస్తుం టారు. ముఖంపై వచ్చే మొటిమలు, మచ్చలు, తామర , ఫంగల్ ఇన్ఫెక్షన్లను తగ్గించి



నిర్మలమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని అందించడంలో ఇది అద్భుతంగా సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా చర్మ కణాలు త్వరగా ముడతలు పడకుండా వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది.

ముందస్తు అవగాహన , వైద్యుల సలహా తప్పనిసరి ప్రకృతి ప్రసాదించిన మొక్కలలో వేప పండు ఎంతో ఉపయోగకరమైన వరం అయినప్పటికీ, సరైన అవగాహన లేదా సమాచారం లేకుండా దీనిని నేరుగా సేవించకూడదు. ప్రతి ఒక్కరి శారీరక తత్వం, వయసు , ఆరోగ్య పరిస్థితి వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి వేప పండును లేదా దాని రసాన్ని అంతర్గతంగా ఆహార రూపంలో తీసుకునే ముందు ఎల్లప్పుడూ అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యులను సంప్రదించి, వారి సూచనల మేరకు సరైన మోతాదును మాత్రమే వాడటం అత్యంత శ్రేయస్కరం.

# బరువు తగ్గడానికి నోరూరించే 'ఓట్స్ రోటీ'

ప్రస్తుతం మైదా లేదా గోధుమ పిండితో పోలిస్తే ఓట్స్‌ను డైట్‌లో భాగం చేసుకునే వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఆరోగ్య నివేదికల ప్రకారం ఓట్స్‌లో పీచుపదార్థం (ఫైబర్), ప్రోటీన్, విటమిన్లు, ముఖ్యమైన ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి తిన్న తర్వాత కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచి, పదే పదే ఆకలి వేయకుండా నియంత్రిస్తాయి. సాధారణంగా ఓట్స్‌ను గంజి లేదా ఉప్మా రూపంలో తినడానికి చాలా మంది ఇష్టపడరు. అలాంటి వారు ఈ సులభమైన పద్ధతి ద్వారా ఎంతో సాఫ్ట్ ఓట్స్ రొట్టెలను ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు.








**కావలసిన పదార్థాలు**

ఓట్స్ పిండి (ఓట్స్‌ను మిక్సీ పట్టి జల్లించినది): 1 కప్పు

నీరు: 1 కప్పు
నెయ్యి: 1 టేబుల్ స్పూన్
ఉప్పు: 1/4 టీస్పూన్

**ఓట్స్ రోటీ తయారీ విధానం**

**పిండి ముద్దను సిద్ధం చేయడం**
మొదటగా ఇళ్లలో ఉండే రోల్డ్ ఓట్స్ లేదా ఇన్‌స్టంట్ ఓట్స్‌ను ఒక మిక్సీ జార్‌లో వేసి మెత్తటి పౌడర్‌లా గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత జల్లెడ సహాయంతో పిండిని జల్లించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి ఒక పాత్రలో ఒక కప్పు నీటిని బాగా మరిగించాలి. నీరు మరుగుతున్న సమయంలో అందులో ఒక చెంచా నెయ్యి రుచికి తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి.

**ఓట్స్ పిండిని కలపడం**
నీరు బాగా మరిగాక స్టవ్ మంటను పూర్తిగా తగ్గించి, జల్లించి పెట్టుకున్న ఓట్స్ పిండిని కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా గరిటెతో బాగా తిప్పాలి. పిండి అంతా నీటిని పీల్చుకున్న తర్వాత స్టవ్ ఆపేసి, పాత్రపై మూత పెట్టి ఒక 10 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. ఆ వేడి ఆవిరికే పిండి మరింత సాఫ్ట్‌గా మారుతుంది.


**రొట్టెలు ఒత్తడం కాల్చడం**
పిండి మిశ్రమం కొద్దిగా చల్లారిన తర్వాత, దానిని ఒక వెడల్పాటి గిన్నెలోకి తీసుకొని చేతులతో బాగా నొక్కుతూ మెత్తటి చపాతీ పిండి ముద్దలా కలుపుకోవాలి. ఆ తర్వాత చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఓట్స్ పిండిలో గ్లూటెన్ ఉండదు కాబట్టి చపాతీ కర్రతో ఒత్తేటప్పుడు అంచులు విరిగిపోయే అవకాశం ఉంది. అందువల్ల ఒక నూనె రాసిన బటర్ పేపర్ లేదా ప్లాస్టిక్ కవర్‌పై కొద్దిగా పొడి పిండి చల్లి, ఈ పిండి ముద్దను ఉంచి, పైన మరొక కవర్ వేసి మెల్లగా గుండ్రని రొట్టె ఆకారంలో ఒత్తుకోవాలి. చివరగా స్టవ్ మీద పెనాన్ని బాగా వేడి చేసి, సిద్ధం చేసుకున్న రొట్టెను జాగ్రత్తగా పెనంపై వేయాలి. దీనిని మీడియం ఫ్లేమ్‌పై రెండు వైపులా అటుఇటు తిప్పుతూ మంచి రంగు వచ్చే వరకు బాగా కాల్చుకోవాలి. ఎంతో మృదువైన, వేడివేడి ఓట్స్ రోటీ ఇప్పుడు వడ్డించడానికి సిద్ధంగా ఉంది. దీనిని మీకు ఇష్టమైన పల్లి చట్నీ, కూరగాయల కుర్మా లేదా తాజా పెరుగుతో తింటే రుచి అద్భుతంగా ఉంటుంది.

# కొద్దిగా అన్నం.. ఒక గుడ్డుతో ఇంటిస్టైల్ రెసిపీ..



**ఎగ్ రైస్‌కు కావాల్సిన పదార్థాలు:**
ఒక కప్పు ఉడికించిన అన్నం, ఇంకా ఒక గుడ్డు, రెండు ఉల్లిపాయలు, నాలుగు పచ్చిమిర్చి, ఇంకా కొద్దిగా కొత్తిమీర, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, ఒక టేబుల్ స్పూన్ కారం, ఒక టేబుల్ స్పూన్ మిరియాల పొడి, రుచికి సరిపడా ఉప్పు, ఇంకా కొద్దిగా బియ్యప్పిండి లేదా రెండు టేబుల్ స్పూన్స్ కార్న్ ఫ్లోర్, దీనికి సరిపడా నూనెను తీసుకోవాలి.

**ఎగ్ రైస్ తయారీ విధానం :**
ముందుగా ఒక గిన్నెలో కొద్దిగా అన్నాన్ని తీసుకుని దానిలో చేత్తో ఒక ముద్దలా చేసుకోవాలి. దీనిని కొంచం లైట్ గా వేయించుకోవాలి. ఇలా వేయించిన తర్వాత దీనిలో దానిలో గుడ్డు బ్రేక్ వేసి దానిలో బాగా కలపాలి. ఇంకా రెండు ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అర కట్ట కొత్తిమీర, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ ను కూడా వేసి కలుపుకోవాలి. ఒక టేబుల్ స్పూన్ కారం, ఇంకా ఒక టేబుల్ స్పూన్ మిరియాల పొడి, ఇంకా కొద్దిగా ఉప్పు కూడా వేసి కలపాలి. అంతే ఎగ్ రైస్ రెడీ. మీరు ఇంకా దీనితో బియ్యప్పిండి లేదా కార్న్ ఫ్లోర్ వేసి దీనిని ఒక మిశ్రమంలాగా చేసుకుని రైస్ టిక్కీలాగా చేసుకోవాలి. చేతితోనే దీనిని తీసుకుని చిన్న టిక్కీల్లాగా చేసుకుని నూనెలో వేయించుకోవడమే.
ఇక ఇప్పుడు పాన్ లో ఆయిల్ వేసి చేసి వీటిని మీడియం మంటపై గోల్డ్ కలర్లోకి మారే వచ్చే వరకు వేయించాలి. ఇవి బయటకు కరకరలాడుతూ ఉన్నా లోపల మాత్రం మెత్తగా ఉంటాయి ఇవి రుచికి కూడా బెస్ట్. ఈ ఎగ్ రైస్ టిక్కీలు అంత టేస్టీగా ఉంటాయి. అసలు లేట్ చేయకుండా దీనిని ఇంట్లో చేసేయండి.



ఇదే రెసిపిని కొందరు అల్లం పేస్ట్ తో చేస్తారు ఇంకొందరు మాసాల పొడితో చేస్తారు కానీ ఎలా చేసినా కూడా రుచి మాత్రం అదుర్స్. కాబట్టి, సరైన కొలతలతో ఇంట్లో చేసుకుని తినండి అస్సలు మిస్ చేయకండి. ఎప్పుడు ఒక ఫుడ్స్ తిన్నా కూడా అంత టేస్ట్ ఉండవు.

దిగొస్తున్న బంగారం, వెండి ధరలు..

## 10గ్రా ధర ఎంతంటే..?




దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధర మళ్లీ పెరగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం వంటి కారణాలు ఈ ధరలపై ప్రభావం చూపిస్తున్నాయి. దీనికితోడు దేశీయంగానూ గిరాకీ నెమ్మదించడంతో ఈ లోహాల ధరలు (+శీశ్రీస, ాఅశ్రీజవతీ ూఖవం) తగ్గుముఖం పడుతున్నాయి. గురువారం హైదరాబాద్ విపణిలో 10 గ్రాముల మేలిమి 24 క్యారెట్ల బంగారం ధర రూ.1.50 లక్షలుగా ఉంది. 22 క్యారెట్ల పుత్తడి (+శీశ్రీస) ధర రూ.1.35 లక్షలు పలికింది. అటు కేజీ వెండి ధర రూ.2.40 లక్షలకు దిగొచ్చింది.

ఇటీవల 10 గ్రాముల బంగారం ధర రూ.1.60 లక్షలుగా ఉండగా.. వారం రోజుల్లోనే రూ.10వేల మేరకు తగ్గడం గమనార్హం. ఇరాన్–అమెరికా మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నందున, సమీపకాలంలో బంగారం, వెండి ధరలు మరికొంత తగ్గే అవకాశం ఉందని బులియన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక, అంతర్జాతీయ విపణిలోనూ ఈ లోహాల ధర తగ్గాయి. ఔన్సు బంగారం ధర 4095 డాలర్లు, ఔన్సు వెండి ధర 63.95 డాలర్లుగా ఉంది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఆగస్టు కాంట్రాక్టుకు బంగారం ఫ్యూచర్స్ ధర రూ.1.48 లక్షలుగా కొనసాగుతోంది. జులై కాంట్రాక్టుకు కేజీ వెండి ధర రూ.2.34 లక్షలుగా ట్రేడ్ అవుతోంది.

త్వరలో వాహనాలూ మాట్లాడుకుంటాయ్...

# ప్రమాదాల నివారణకు V2V వ్యవస్థ

రోడ్లు విస్తరిస్తున్నా.. వేగ నియంత్రణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా రోడ్డు ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. వాహనాలు పరస్పరం ఢీకొని రోజూ ఎక్కడో ఒక చోట మనుషులు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఈ తరహా ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రమాద నివారణ సాంకేతికను తీసుకురాబోతోంది. కార్లు, ట్రక్కులు, టూవీలర్లకు వెహికల్–టు– వెహికల్ (V2V) కమ్యూనికేషన్ సిస్టమ్‌ను తప్పనిసరి చేయబోతోంది. ఇందుకోసం ఉద్దేశించిన ముసాయిదా నిబంధనలను తాజాగా విడుదల చేసింది. జూన్ 20 వరకు భాగస్వామ్యపక్షాల నుంచి అభిప్రాయాలు స్వీకరించి తుది నిర్ణయం తీసుకోనుంది.




**వాహనాలు మాట్లాడుకుంటాయ్**
రహదారి భద్రతను పెంచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త ప్రతిపాదనతో ముందుకొచ్చింది. ఇది కార్లు, ట్రక్కులు, ద్విచక్ర వాహనాలు వాటి వేగం, లొకేషన్, ప్రయాణించే దిశ, బ్రేకింగ్ వంటి కీలక సమాచారాన్ని రియల్‌టైమ్‌లో ఒకదానితో ఒకటి పంచుకుంటాయి. దీనివల్ల ప్రమాదం జరగడానికి ముందే డ్రైవర్లను అప్రమత్తం చేయొచ్చు. ముందు వెళుతున్న వాహనం సడన్ బ్రేక్ వేసిన సందర్భంలోనూ వాహనాలు పరస్పరం ఢీకొట్టకుండా ఈ వ్యవస్థ ప్రమాదాలను నివారిస్తుంది.

**ఎలా పనిచేస్తుంది?**
ఈ వ్యవస్థ వెహికల్–టు–ఎవ్రీథింగ్ (ఎ2శ) సాంకేతికత ఆధారంగా పనిచేస్తుంది. ఈ సిస్టమ్ మొబైల్ నెట్‌వర్క్‌పై ఆధారపడకుండా ప్రత్యేక రేడియో ఫ్రీక్వెన్సీల ద్వారా వాహనాలు పరస్పరం సందేశాలు మార్చుకుంటాయి. 5,875--5,905 మీఎట్ బ్యాండ్‌పై వీ2వీ సాంకేతికత పనిచేస్తుంది. 5,905--5,925 మీఎటను తదుపరి తరం ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ అప్లికేషన్ కోసం కేటాయించారు. కచ్చితమైన లొకేషన్ సమాచారం కోసం వీ2వీ వ్యవస్థ మన సొంత ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ అయిన నావిక్‌తో పాటు జీపీఎస్, గగన్‌లను ఉపయోగించుకుంటుంది. ఇది ఓపెన్–స్కై పరిస్థితుల్లో 2.5 మీటర్ల కంటే మెరుగైన కచ్చితత్వంతో సెకనుకు కనీసం 10 సార్లు లొకేషన్ డేటాను అప్‌డేట్ చేస్తుంది. ఈ పరికరం ధర రూ.5 వేల నుంచి రూ.7వేల వరకు ఉంటుంది. ద్విచక్ర, త్రిచక్ర, ప్యాసింజర్, సరకు రవాణా వాహనాలకు ఆన్‌బోర్డు యూనిట్లను అమర్చాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థ వల్ల రోడ్డు ప్రమాదాలను 80 శాతం వరకు తగ్గించవచ్చని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గతంలో అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ పరికరాన్ని వాహనాల్లో తప్పనిసరి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## ఆంత్రోపిక్‌తో TCS జట్టు.. 50 వేల మంది ఉద్యోగులకు ఏఐ టూల్స్


ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఎజూ) అంతర్జాతీయ దిగ్గజ ఏఐ సంస్థ ఆంత్రోపిక్‌తో జట్టు కట్టింది. వ్యాపారాల్లో ఏఐ వినియోగాన్ని వేగవంతం చేయడం, సమర్థమైన ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఇరు కంపెనీలూ ఓ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇందులోభాగంగా టీసీఎస్ ఒక ప్రత్యేకమైన వ్యాపార విభాగాన్ని ఏర్పాటుచేస్తుంది. తమ సంస్థలోని ఇంజినీరింగ్, ఫైనాన్స్, లీగల్, మార్కెటింగ్, సేల్స్ విభాగాలకు చెందిన 50 వేల మంది ఉద్యోగులకు ఆంత్రోపిక్ 'క్లాడ్' టూల్స్‌ను అందించనుంది.




**టీసీఎస్‌లో ఉద్యోగులతో సమానంగా ఏఐ ఏజెంట్లు**
ఈ భాగస్వామ్యం ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్, ఏవియేషన్, టెలికాం, మెడ్‌టెక్ వంటి కీలక రంగాలకు అవసరమైన కస్టమ్ ఏఐ ఉత్పత్తులను ఈ రెండు సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేసి మార్కెట్‌లోకి తీసుకొస్తాయి. క్లయింట్ సేవలు, వ్యాపార నిర్వహణ పనులను ఆటోమేటిక్‌గా చేసి, ఉత్పాదకతను పెంచేందుకు క్లాడ్ ఏఐని ఉపయోగిస్తారు. భారత్‌తో కలిసి పనిచేసే విషయంలో ఆంత్రోపిక్ కట్టుబడి ఉందని టీసీఎస్‌తో భాగస్వామ్యం నిరూపిస్తోందని ఆంత్రోపిక్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ ఆరియో అమోడోయ్ పేర్కొన్నారు. కస్టమర్ల ఉత్పాదకతను పెంచేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె.కృతివాసన్ పేర్కొన్నారు

## స్టాక్ మార్కెట్ Stock Market

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు నెలకొనడంతో రోజంతా సూచీలు ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా ఐటీ రంగ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ 150.63 పాయింట్ల నష్టంతో 73,832.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 53.35 పాయింట్ల నష్టంతో 23,161.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.75గా ఉంది.

సెన్సెక్స్ ఉదయం 73,615.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,983.18) నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం కాసేపు లాభాల్లోకి వెళ్లింది. ఆ సమయంలో 74,394.34 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుని 73,832.55 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ , అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్ షేర్లు నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 92 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4092 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## స్పేస్‌ఎక్స్ ఐపీఓతో కోటీశ్వరులు కానున్న వేలాది మంది ఉద్యోగులు

ప్రపంచ బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ ఐపీఓకు సిద్ధమైంది. సాధారణంగా ఏదైనా పెద్ద కంపెనీ మార్కెట్లోకి వస్తే కేవలం ఓనర్లు, టాప్ బాస్‌లు మాత్రమే అపర కుబేరులు అవుతుంటారు. కానీ ఎలాన్ మస్క్ తన కంపెనీలో ఒక సరికొత్త ట్రెండ్‌కు తెరలేపారు. స్పేస్‌ఎక్స్ విలువను మార్కెట్ విశ్లేషకులు సుమారు 1.77 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేస్తున్నారు.




ఈ లెక్కన కంపెనీ ఒక్కో షేరును 135 డాలర్ల ధరతో మార్కెట్లోకి తెస్తే, కేవలం ఎలాన్ మస్క్ మాత్రమే కాదు.. కంపెనీలో పనిచేస్తున్న, పనిచేసి విడిచిపెట్టిన సుమారు 4,400 మంది ఉద్యోగులు రాత్రికి రాత్రే కోటీశ్వరులు కాబోతున్నారు. వీరిలో దాదాపు 400 మంది ఉద్యోగుల షేర్ల విలువ ఏకంగా 100 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 958 కోట్లు) దాటవచ్చని 'న్యూయార్క్ టైమ్స్' నివేదిక వెల్లడించింది.
దీనికి కారణం స్పేస్‌ఎక్స్ తన ఉద్యోగులకు జీతంతో పాటు కంపెనీ షేర్లను కూడా భారీగా కేటాయించడమే. ఉదాహరణకు, 2011లో కంపెనీలో చేరిన ట్రెవర్ హైస్ అనే సాధారణ ఉద్యోగికి జీతం ప్యాకేజీలో భాగంగా లక్షకు పైగా షేర్లు వచ్చాయి. ఇప్పుడు ఐపీఓ రేటు ప్రకారం చూసుకుంటే ఆయన ఒక్కడి ఆస్తి విలువే ఒక్కసారిగా 13.5 మిలియన్ డాలర్లకు (రూ. 129 కోట్లకు పైగా) చేరుకుంటుంది. ఈ ఐపీఓ కేవలం ఉద్యోగులకే కాదు, సాధారణ రిటైల్ పెట్టుబడిదారులకు కూడా ఒక సువర్ణ అవకాశం కానుంది.

## ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్.. మరింత కాస్ట్‌లీ!

యాపిల్ తయారు చేసే ఐఫోన్లకు ఉండే క్రేజే వేరు. కొత్త ఐఫోన్ వస్తుందంటే చాలు కొన్ని రోజుల ముందే ఆరా తీస్తుంటారు. కొత్తగా మార్కెట్‌లోకి వస్తే క్యూ కట్టి మరీ కొనేస్తారు. యాపిల్ గతేడాది తెచ్చిన ఐఫోన్ 17 సిరీస్‌కూ మంచి స్పందన లభించింది. మరీ ముఖ్యంగా నారింజ రంగులో తీసుకొచ్చిన ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ఓ దశలో బుకింగ్‌లూ నిలిపివేయాల్సి వచ్చింది. ఈ ఏడాది 18 ప్రో మ్యాక్స్ రాబోతోంది ఈ మొబైల్ కోసం ఎదురుచూస్తున్న యాపిల్ ప్రియులకు షాక్. ఐఫోన్ 17 ప్రో మాక్స్‌తో పోలిస్తే 18 ప్రో మాక్స్ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈసారి ప్రో మ్యాక్స్‌లో ఆ స్థాయిలో అప్‌గ్రేడ్‌లు ఉండటం, ఉత్పత్తి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో యాపిల్ భారీ స్థాయిలో దీని ధరలు పెంచనున్నట్లు టెక్ నిపుణులు చెబుతున్నారు.
గతేడాది ఐఫోన్ 17 ప్రో మాక్స్ 256 జీబీ వేరియంట్ ధరను 1,199 డాలర్లుగా కంపెనీ నిర్ణయించింది. భారత్‌కు వచ్చేసరికి దాని ప్రారంభ ధర రూ.1,49,900గా యాపిల్ నిర్ణయించింది. ఈ ఏడాది రాబోయే ఐఫోన్ 18 ప్రో మాక్స్ ధర 1299 డాలర్లు ఉంటుందని సమాచారం. ఈ లెక్కన చూస్తే దేశీయ మార్కెట్‌లో వీటి ధరలు మరింత పెరగనున్నాయి.



ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
13-6-2026

## ఇసుక వివాదంతో మళ్లీ చర్చల్లోకి
# కొప్పుల ఈశ్వర్ హయాం





### ధర్మపురిలో రాజకీయ వేడి.. పాత ఆరోపణలు, కొత్త విమర్శలు

**జగిత్యాల ప్రతినిధి,(సింగిడి):** ధర్మపురి నియోజకవర్గ రాజకీ యాల్లో మాజీ మంత్రికొప్పుల ఈశ్వర్ మరోసారి చర్చనీయాం శంగా మారారు. ఇటీవల ఇసుక వ్యాపారానికి సంబంధించిన వివాదంలో ప్రస్తుత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. అదే సమ యంలో మాజీ మంత్రి హయాం లో ప్రభుత్వ పథకాల అమలు, అనుచరుల పాత్ర, ప్రజలతో సంబంధాలపై గతంలో వినిపించిన విమర్శలు మళ్లీ తెరపైకి వస్తున్నాయి. ఇటీవల ట్రాక్టర్ యజమానుల సంఘానికి చెందిన కొందరు సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియో ల్లో మాజీ మంత్రి అనుచరులపై వివిధ ఆరోపణలు చేశారు. సబ్సిడీ ట్రాక్టర్లు, సంక్షే మ పథకాలు, ఇసుక రవాణా తదితర అంశాల్లో అవకతవకలు జరిగాయని వారు పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణ లపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. మాజీ మంత్రి సన్నిహితులుగా పనిచేసిన కొందరి ఆర్థిక, రాజకీయ ఎదుగుదలపై కూడా స్థానికంగా చర్చ జరుగుతోంది. అధికారంలో ఉన్న కాలంలో కొందరు ప్రభావవంతమైన స్థానాలకు చేరుకున్నారని, పలు నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారని ప్రత్యర్థి రాజకీయ వర్గాలు విమర్శిస్తున్నాయి. అయితే వీటిపై సంబంధిత వ్యక్తుల వివరణ అందుబాటులో లేదు. ధర్మపురి నియోజకవర్గంలో అమలైన దళిత బంధు, బీసీ బంధు, కళ్యాణలక్ష్మి, గొర్రెల పంపిణీ, సబ్సిడీ ట్రాక్టర్లు వంటి పథకాల అమలుపై కూడా అప్పట్లో పలు ఫిర్యాదులు వచ్చినట్లు రాజకీయ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. పథకాల ఎంపికలో పారదర్శకత లేదని కొందరు ఆరోపిస్తుండగా, మరోవైపు ఆ కాలంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని బీఆర్ఎస్ నాయకులు వాదిస్తు న్నారు. ఇటీవల ప్రారంభమైన ఇసుక వివాదం నేపథ్యంలో మాజీ మంత్రి హయాంపై మళ్లీ రాజకీయచర్చ మొదలైంది. అధికారంలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలు, అనుచరుల పాత్ర, ప్రజల్లో ఏర్పడిన అభిప్రాయాలపై రాజకీయ ప్రత్యర్థులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ విమర్శలకు మాజీ మంత్రి లేదా ఆయన వర్గం నుంచి పూర్తి స్థాయి స్పందన రావాల్సి ఉంది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి : కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలో ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆసుపత్రులు, ఆరోగ్య ఉప కేంద్రాలు సహా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ కు దీటుగా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వాసుపత్రుల్లో మంచి వైద్యం అందుతుందన్న నమ్మకం ప్రజల్లో పెంపొందించాలని వివరించారు. ఆసుపత్రుల్లో ఏవైనా మౌళిక సదుపాయాల పనులు, వైద్య పరికరాలు అవసరం ఉన్నా యేమో అని అడిగి తెలుసుకున్నారు. వర్షా కాలంలో అంటువ్యాధులతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చిన్నారులకు టీకాలు నిర్ణిత సమయాను గుణంగా అందివ్వాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పనులు త్వరితగతిన పూర్తి చేసి, వైద్యసేవలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, వైద్యాధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, అధికారులు పాల్గొన్నారు.

## కథనానికి స్పందన
### రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**సుల్తానాబాద్, (సింగిడి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు సుగ్లంపల్లి రాజీవ్ రహదారి నుండి శ్రీరాముల పల్లె వరకు రోడ్డు విస్తరణ లో భాగంగా ఇరువైపులా గ్రావెల్ తో ర్యాంపులు పూడ్చే కార్యక్ర మాన్ని ఒకటో వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్, కాంగ్రెస్ శ్రే ణులు దుగ్యాల సంతోష్ రావు ఆధ్వ ర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ, వార్డు ప్రజల సౌకర్యార్థం విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తునా మని అన్నా రు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం తప్పక ఉండాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, (సింగిడి) :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం తప్పక ఉండాలని, టాయిలెట్ సౌకర్యంలేని పాఠశాలలు ఒక్కటి కూడా ఉండటానికి వీళ్ళేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, కిచెన్ షెడ్స్ సహా పలు అంశాలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మరుగుదొడ్ల సౌకర్యం లేని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పాఠశాలకు మరుగుదొడ్లు అత్యంత ముఖ్యమని తెలిపారు. గతంలో విద్యాశాఖ అధికారుల నుంచి తెప్పించుకున్న నివేదిక ప్రకారం 97 పాఠశాలలకు టాయిలెట్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వాటిలో కొన్ని పాఠశాలల్లో నిర్మాణాలు పూర్తి కాగా 26 పాఠశాలల్లో నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని వాటిని జూన్ చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని ఆదేశించారు. అదేవి ధంగా పాఠశాలల్లో మంజూరైన కిచెన్ షెడ్యూల్ నిర్మా ణాల ను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఎంఈఓలు తమ





పరిధిలోని పాఠశాలల్లో అపార్ ఐడీల జనరేషన్ ప్రక్రియ పెంచాలన్నారు. దాంతో పాటుగా యూడైస్అప్డేషన్, ఎంఈఓల స్కూల్ విజిట్స్ కూడా పెరగాలని ఆదేశించారు. జిల్లాలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలకు సంబంధించి మండల అధికారులు తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. జిల్లాలో అన్ని పాఠశా లలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి**

ఉపాధి హామీ పథకంలో భాగంగా మొత్తం యాక్టివ్ జాబ్ కార్డుల్లో 40% కూలీలకు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలకు ఆదేశించారు. కొత్త పనులు చేపట్టి కూలీలకు పని కల్పించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులు, వార్డు మెంబర్లకు ఇంకుడు గుంతలను మంజూరు చేసి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కల పెంపకం కోసం స్థలాలను గుర్తించి కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకోవాలని ఆ దిశగా ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని సూచించారు. ఇక జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులను గుర్తించి వేగంగా వారి దరఖాస్తులను ఉన్నతాధికారులకు ఫార్వర్డ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా లబ్ధిదారులకు రూ.20వేల రూపాయల లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమాలన్నింటిలో గ్రామ కార్యదర్శులు భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా 'ఏక్ పేడ్- మాకే నామ్' అనే వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి, గృహ నిర్మాణ శాఖ పీడీ విఠోబా, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల చెరువు మత్తడి తగ్గించాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, (సింగిడి):** హుజురాబాద్‌లోని గుండ్ల చెరువు మత్తడి ఎత్తుగా ఉండటంతో ప్రతి వర్షాకాలంలో బ్యాక్ వాటర్ కారణంగా పట్టణంలోని పలు కాలనీలు నీట మునుగుతున్నాయని, అలాగే చెరువు వెనుక భాగంలో ఉన్న రైతుల వ్యవసాయ భూములు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గుండ్ల చెరువు మత్తడిని తగ్గించాలి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత రైతులు స్థానిక ప్రజలు బిఆర్ఎస్ నాయకులతో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, గుండ్ల చెరువు మత్తడి ఎత్తుగా ఉండటం వల్ల ప్రతి ఏడాది వర్షాకాలంలో హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మవాడతో పాటు పలు కాలనీలు జలమయం అవుతున్నాయని, వందల రైతుల పంట భూములు నీట మునిగి రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి గుండ్ల చెరువు మత్తడిని తగ్గించాలి అని



శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, రైతులు పట్టణ ప్రజలకు న్యాయం జరిగే వరకు ఈ అంశంపై నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీనివాస్ ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ సరిగొమ్ముల వెంకటేష్ హుజురాబాద్ మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి నాయకులు యూత్ నాయకులు మహమ్మద్ జానీ మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి
# లక్ష్యంగా పనిచేస్తున్నాం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫర్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి, (సింగిడి):** నీటిపారుదల, రహదారులు, వ్యవసాయం,అన్ని రంగాలలో నల్గొండ జిల్లాను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజె క్టులు, రహదారులు, ధాన్యం సేకరణ తదితర అంశా లపై సమీక్ష నిర్వహించారు. నల్గొండ జిల్లా అంతటికి సాగునీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేయడమే ధ్యేయమని, అందుకే ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్, బ్రాహ్మణ వెల్లెముల ,ఎస్ఎల్బీసీ సొరంగం వంటివి చేపట్టిన ట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్ ను అభినందించారు. నల్గొండ జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ధా న్యం పండిందని, అయితే ప్రతి సీజన్లో రైతులు వరినే పండించకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. పంట మార్పిడి పై అధికారు లతో పాటు,



మహిళా సంఘాలు అందరూ అవగాహన కల్పించాలన్నారు. ఆర్ అండ్ బి రహదారులపై సమీక్ష సందర్భంగా నార్కెట్ పల్లి వద్ద ఆర్ఓబి పనులు చేపట్టేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని, మిగిలిపోయిన భూసేకరణకు సంబంధించి చెల్లింపులు చేసి పిఎన్ జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేస్తూ పనులు వేగవంతం చేసేందుకు కలెక్టర్ వద్ద ఉన్న నిధులను వినియోగించుకోవా లని చెప్పారు. కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ,పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్ రెడ్డి,ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిచ్చయ్య, పౌర సరఫరాల డిఎం రామ్ పతి నాయక్, ఇతర అధికారులు ఉన్నారు

# రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి

### ప్రమాద బాధితులను కాపాడిన వారికి రూ.25 వేల ప్రోత్సాహకం,140 మందికి హెల్మెట్ల పంపిణీ
### చొప్పదండిలో అవగాహన సదస్సు
### రోడ్డు భద్రత, రైల్వే శాఖ ఐజీ రమేష్ నాయుడు




**కరీంనగర్, (సింగిడి):** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, రోడ్డు భద్రతా నియ మాలను తప్పని సరిగా పాటించాలని రోడ్డు భద్రత, రైల్వే శాఖ ఐజీ రమేష్ నాయుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంన గర్ పోలీసు కమిష నర్ గౌస్ ఆలం సూచించారు. బుధవారం చొప్పదండిలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి ఏడాది వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రస్తుతం పట్టణంలో రోడ్డు పనులు జరుగు తున్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని కోరారు. రోడ్డు ప్రమా దాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు సభలు, సమావేశాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారిని 'రహవీర్'గా గుర్తించి రూ. 25వేల ప్రోత్సాహకంఅందజేస్తామని తెలిపారు. గంగాధర మండలంలో ప్రమాదానికి గురైన వృద్ధురాలిని ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను 'రహవీర్'గా సత్కరించారు. అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ 140 మందికి ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణతోనే ప్రాణ రక్షణ

### భిక్కనూర్‌లో 'అరైవ్-అలైవ్' అవగాహన కార్యక్రమం
### పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ అషిష్ సంగ్వాన్, అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి
### హెల్మెట్ల పంపిణీ, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు సూచనలు



**భిక్కనూర్, (సింగిడి):** భిక్కనూర్‌మండలంలో బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 'అరైవ్-అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జిల్లాకలెక్టర్ అషిష్ సంగ్వాన్, అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెల్మెట్లను పంపిణీ చేసి ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగా హన కల్పించారు. జిల్లా పోలీసు అధికారి ఎం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో రోడ్డు ప్రమాదా లను తగ్గించేందుకు తప్పనిసరిగా హెల్మెట్‌ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటిం చాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, మోసపోతే వెంటనేటోల్‌ఫ్రీనంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

**అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100..**

బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు అడగరని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఇతరులతో పంచు కోవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112కు కాల్ చేసి పోలీసు సహాయం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లురామంచ తిరుపతి, శేషరావు, పీసీలు ప్రభాకర్, సాయిలు పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. కార్యక్రమంలో బిక్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచ్ రేఖ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు,ప్రజలుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు ప్రజలకు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

# సామాజిక సేవ కార్యక్రమాలకు ప్రాధాన్యత

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, (సింగిడి) :** మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, అరుంధతి లక్ష్మణ్ రెడ్డి ల 60వ వివాహ మహోత్సవం సందర్భంగా మల్కాజిగిరిలోని సెయింట్ మార్టిన్ విద్యాసంస్థల ఉద్యోగ సిబ్బందికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా త్రీ-జార్ మిక్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్నా యాదవ్, ప్రభాకర్ గౌడ్, కేబుల్ రమేష్, అనిల్, సిద్ధి రాములు, ఉపేందర్, ఢిల్లీ పరమేశ్, శరణ్ గిరి, సురేష్, ప్రశాంత్ రెడ్డి, పవన్, రేవంత్ రెడ్డి, భాస్కర్ గౌడ్, యాదగిరి, ప్రేమ్ కుమార్, వెంకటేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

**మహదేవపూర్, (సింగిడి) :** వాతావరణ శాఖ సూచన మేరకు ఎల్లినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే అవ కాశం ఉన్న నేపథ్యంలో రైతాంగం ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచా యతీలో స్థానిక సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో 4,6,8,10 తేదీలలో అన్నిగ్రామపంచాయతీలలో మున్సిపల్ వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రామసభలు విజయవంతం అయ్యాయని తెలిపారు. వాతావరణశాఖ సూచన మేరకు వెళ్లిన ప్రభావం ఉన్నందున వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రణాళిక ప్రకారం రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని వారికి రైతాంగం సహకరించాలని తెలిపారు. వాతావరణ శాఖ సలహాలు సూచనలు పాటించడం తోపాటు వ్యవసాయంలో మెలుకువలు పాటించాలని,

### ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించి అధిక దిగుబడులు వచ్చేలా రైతాంగానికి తెలియజేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ సవరణ జూన్ 15 నుండి జరుగుతుందని, దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో జరిగిందని ప్రస్తుతం మన జిల్లాలో జరుగుతుందని , ప్రతి ఇంటికి బూత్ స్థాయి అధికారులు వస్తారని ఓటర్ల వివరాలు ఇవ్వాలని తెలిపారు. ఏవైనా సలహాలు సూచనలు అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్‌కు లిఖితపూర్వకంగా అందజేయాలని, సమస్యలను ఆయా శాఖల అధికారులు దృష్టికి తీసుకు వెళ్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని వివరించారు. వృత్తి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిసు_్తన్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు ప్రజాప్రతి నిధులు యంత్రాంగం సహకారంతో సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఈ గ్రామ సభలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, ఆర్డీవో రవీందర్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో రవీంద్రనాథ్, వ్యవసాయ శాఖ ఏడిఎ శ్రీపాల్, సిడిపిఓ రాధిక, వైద్యాధికారి సుష్మిత, ఎఫ్డిఓ రవి, ఉప సర్పంచ్ శ్రీజ తోపాటు వార్డు సభ్యులు, ఇతర శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నీకు పొలిటికల్ భిక్ష పెట్టిన నేతపైనే విమర్శలా..?

### మంత్రి శ్రీధర్ బాబుపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి
### పుట్ట మధుకు టీపీసీసీ సెక్రెటరీ పెద్దెల్లి ప్రకాష్ హెచ్చరిక
### గోదావరిఖనిలో మీడియా సమావేశం




**గోదావరిఖని, (సింగిడి):** తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని, వాటిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) తీవ్రంగా ఖండిస్తోందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది పెద్దెల్లి ప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం గోదా వరిఖనిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని ప్రాంతంలో అభివృద్ధి, ప్రజాసేవకు చిరునామాగా నిలిచిన శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించిన ట్లుగా ఉందని ఆయన విమర్శించారు. రాజకీయంగా ఎదగడానికి శ్రీధర్ బాబు ప్రోత్సాహం పొందిన పుట్ట మధు, అదే నాయకుడిపై విమర్శలు చేయడం కృతఘ్నతకు, రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. మంథని ప్రజల విశ్వాసంతో శ్రీధర్ బాబు వరుసగా ఐదుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషే ఆ విజయాలకు కారణమని తెలిపారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం పలుమార్లు ప్రశంసించారని గుర్తు చేశారు. పుట్ట మధు రాజకీయ చరిత్ర, ఆయన హయాంలో చోటుచేసుకున్న వివాదాలు ప్రజలకు బాగా తెలుసని, అందుకే మంథని ప్రజలు పలుమార్లు ఆయనను తిరస్కరించారని పేర్కొన్నారు. అయినప్పటికీ ఆత్మపరిశీలన చేసుకోకుండా కేవలం వార్తల్లో నిలవాలనే ఉద్దేశంతోనే ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల గోదావరిఖనిలో జరిగిన ఘటనలో చట్టం తన పని తాను చేసుకుంటుందని, పోలీసుల విధి నిర్వహణకు లేదా చట్టపరమైన చర్యలకు మంత్రి శ్రీధర్ బాబుతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అలాంటి అంశాలను అనవసరంగా మంత్రితో ముడిపెట్టడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని విమర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు గురించి మాట్లాడే ముందు పుట్ట మధు తన రాజకీయ చరిత్రను, ప్రజలు తనకు ఇచ్చిన తీర్పును గుర్తు చేసుకోవాలని పెద్దెల్లి ప్రకాష్ సూచించారు. భవిష్యత్తులో కూడా నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

ప్రభాతవన
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం
13-6-2026

# ఎడిటోరియల్

## కాలిపోయింది భవనం కాదు... పాలకుల మనస్సాక్షి!"

### లాభాల కోసం ప్రాణాల బలి... ఇదేనా వికసిత భారత్?

ఢిల్లీలో జరిగిన అగ్నిప్రమాదం ఒక సాధారణ ప్రమాదం కాదు. అది వ్యవస్థ చేసిన హత్య. అది నిర్లక్ష్యం చేసిన నరమేధం. అది అవినీతి, అధికారుల కుమ్మక్కు, కార్పొరేట్ దాహం కలిసి రాసిన మరణ శాసనం.ఒక సాధారణ "బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్" వసతి కేంద్రంగా అనుమతి పొందిన భవనం, ఒక్కసారిగా 26 గదుల వాణిజ్య హోటల్‌గా ఎలా మారింది? ఈ ప్రశ్నకు సమాధానం ఒక్కటే – అధికార యంత్రాంగం అవినీతి ముందు మోకరిల్లింది. డబ్బు సంచుల ముందు చట్టాలు మూగబోయాయి. భద్రతా నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయి.

ఇది వ్యక్తిగత తప్పిదం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ సహజ స్వభావం. లాభం కోసం ఎంతటి ప్రమాదాన్నైనా భరించే సంస్కృతి. మనిషి ప్రాణం కంటే లాభం ముఖ్యం అనే ఆర్థిక తత్వం. భవనం యజమాని ఎక్కువ గదులు పెంచుకొని మరింత డబ్బు సంపాదించాలని చూశాడు. అధికారులు తమ వాటా తీసుకొని కళ్లు మూసుకున్నారు.

**ఫలితం.. నిరపరాధుల ప్రాణాలు బూడిదయ్యాయి.**

అగ్నిప్రమాదం సంభవించిన తర్వాతకూడా ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా కనిపించింది.గంటల తరబడి భవనం మంటల్లో కాలుతుంటే, లోపల చిక్కుకున్నవారు ఆర్తనాదాలు చేస్తుంటే, రక్షించాల్సిన అధికారులు కనిపించలేదు. ఫైర్ సేఫ్టీ వ్యవస్థలు పనిచేయలేదు. అత్యవసర నిష్క్రమణ మార్గాలు లేకపోయాయి. భవనం నుంచి ప్రాణభ యంతో దూకుతున్న వారిని కాపాడేందుకు సాధారణ ప్రజలు పరుపులు తెచ్చి పట్టుకోవాల్సి వచ్చింది. ప్రజలు ప్రభుత్వం చేయాల్సిన పని చేశారు. ప్రభుత్వం ప్రేక్షకుడిగా నిలిచింది.

ఇది ఒక్క ఢిల్లీ కథ కాదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్తితి. గుజ రాత్‌లో మోర్బీ వంతెన కూలినప్పుడు కూడా ఇదే జరిగింది. రాజ్‌కోట్ గేమింగ్ జోన్ అగ్నిప్రమాదంలో పిల్లలు సజీవదహ నం అయినప్పుడు కూడా ఇదే జరిగింది. పాఠశాలలు, హాస్టళ్లు, ఫ్యాక్టరీలు, మాల్స్, ఆసుపత్రులు– ఎక్కడ చూసినా భద్రత కంటే లాభాలకే ప్రాధాన్యం.

బీజేపీ ప్రభుత్వం తరచూ "వికసిత భారత్", "అమృతకాలం", "విశ్వగురు" అంటూ భారీ ప్రచారం చేస్తోంది. కానీ సామాన్య ప్రజల ప్రాణ భద్రత విషయంలో మాత్రం పరిస్థితి దారుణంగా ఉంది. కోట్ల రూపాయలు ప్రకటనలకు ఖర్చు చేసే ప్రభుత్వం, భద్రతా తనిఖీలు కఠినంగా అమలు చేయడంలో ఎందుకు విఫలమవుతోంది? ఎందుకు అక్రమ నిర్మాణాలు పెరుగుతు న్నాయి? ఎందుకు ప్రతి ప్రమాదం తర్వాత మాత్రమే అధికా రులు మేల్కొంటారు?


ప్రమాదం జరిగిన వెంటనే ఒక సంతాప ప్రకటన, కొన్ని లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒక విచారణ కమిటీ, మీడియా హడావిడి. కొన్ని రోజుల తర్వాత కేసు చల్లారిపోతుంది. బాధిత కుటుంబాలు తమ కన్నీళ్లతో ఒంటరిగా మిగిలిపోతాయి. కానీ అసలు నేరస్తులు, అక్రమాలకు అనుమతి ఇచ్చిన అధికారులు, రాజకీయ అండదండలు అందించిన పెద్దలు మాత్రం తప్పించుకుంటారు. ప్రజల ప్రాణాల కంటే పెట్టుబడిదారుల లాభాలకు విలువ ఇచ్చే వ్యవస్థలో ఇలాంటి విషాదాలు ఆగవు. ప్రజల భద్రత, నివాస హక్కు, పనిస్థల భద్రతలను ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా గుర్తించే ప్రజాకేంద్రీకృత విధానాలు వచ్చినప్పుడే మార్పు సాధ్యం.

ఈ అగ్నిప్రమాదంలో కాలిపోయింది కేవలం ఒక భవనం కాదు. కాలిపో యింది ప్రభుత్వ బాధ్యత. కాలిపోయింది అధికారుల నిజాయితీ. కాలిపో యింది "వికసిత భారత్" అనే నినాదం వెనుక ఉన్న వాస్తవ ముఖచిత్రం.

ప్రశ్న ఒక్కటే – ఈ దేశంలో సామాన్యుడి ప్రాణానికి విలువ ఎప్పుడు వస్తుంది? లేక మరో ప్రమాదం, మరో సంతాప సందేశం, మరో విచారణ కమిటీ కోసం ఎదురు చూడాలా?

## 277 కోట్ల వీక్షణల
# ఖాన్ సార్ సంస్థపై దాడి...
### విద్యా రంగంలో పెను సంచలనం!

డిజిటల్ విద్యా వేదికలపై 277 కోట్లకు పైగా వీక్షణలు, 2.59 కోట్లకు పైగా సబ్‌స్క్రైబర్ల ఆదరణతో గుర్తింపు పొందిన ప్రముఖ విద్యావేత్త ఫైజల్ ఖాన్ (ఖాన్ సార్) నేతృత్వంలోని 'ఖాన్ గ్లోబల్ స్టడీస్' సంస్థకు సంబంధించిన ఒక వార్త ప్రస్తుతం చర్చనీయాంశమైంది. గతంలో ఒక ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ నుండి వచ్చిన రూ. 107 కోట్ల భారీ ఆఫర్‌ను సైతం ఆయన తిరస్కరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన బీహార్ పోలీస్ రిక్రూట్‌మెంట్ ఫలితాలలో ఖాన్ సంస్థకు చెందిన విద్యార్థులు రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత సాధించారనీ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన రాహుల్ కుమార్, అమిత్ పాశ్వాన్, ప్రియా కుమారి వంటి పలువురు నిరుపేద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని సమాచారం. అయితే, విద్యార్థులు విజయానందంలో ఉండగానే, జూన్ 2, 2026 రాత్రి బీహార్ రాజధాని పాట్నాలోని ముసల్లాపూర్ హాట్ ప్రాంతంలో ఉన్న సదరు విద్యాసంస్థ పరిసరాల్లో ఒక హింసాత్మక ఘటన చోటుచేసుకున్నట్లు సోషల్ మీడియా వేదికలపై కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, కారణాలపై భిన్నమైన వాదనలు ప్రచారంలో ఉన్నాయి. దీనిపై వాస్తవ పరిస్థితి ఏమిటనేది అధికారిక వర్గాలు లేదా సదరు విద్యాసంస్థ నిర్ధారించాల్సి ఉంది.




**ఫిర్యాదు, సీసీటీవీ ఫుటేజీలు, పోలీసుల దర్యాప్తు**

ఢిల్లీ, పాట్నా వంటి నగరాలలో అనేక కోచింగ్ సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయనే విమర్శలు ఉన్న తరుణంలో, ఖాన్ సార్ తక్కువ ఖర్చుతో విద్య అందిస్తున్నారనే అభిప్రాయం పలువురు విద్యార్థుల్లో ఉంది. ఈ నేపథ్యంలో జరిగిన దాడి పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇది కేవలం వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక విద్యా రంగంలో పెరుగుతున్న పోటీ, వ్యాపార ప్రయోజనాలు లేదా ఇతర కారణాల ప్రభావమా? అనే అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. విద్యా రంగంలో పెరుగుతున్న వాణిజ్యీకరణపై దేశవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతున్న నేపథ్యంలో, రాత్రి సమయంలో జరిగిన దాడిలో సంస్థ బోర్డులు, హోర్డింగులు ధ్వంసం కావడం, అలాగే విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది గాయపడడం వంటి ఘటనలు విద్యా కేంద్రాల భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమయ్యేలా చేస్తున్నాయి.

**తుపాకీ కాల్పుల కలకలం – దర్యాప్తులో కొత్త కోణాలు**

సంచలన ఘటనకు సంబంధించి ఖాన్ సార్ మేనేజర్ ఇచ్చిన అధికారిక లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా పాట్నా పోలీసులు రంగంలోకి దిగి సీసీటీవీ ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. దాడి వెనుక ప్రత్యర్థి సంస్థకు చెందిన కొందరి ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయని పేర్కొంటూ, పోలీసులు కొందరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించబడింది. దాడి జరిగిన ప్రారంభ సమయంలో తుపాకీ కాల్పులు జరిగాయని ఖాన్ సార్ వర్గం ఆరోపించినప్పటికీ, పోలీసులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో ప్రత్యర్థుల వైపు నుంచి ఎలాంటి కాల్పులు జరగలేదని తేలింది. అదే సమయంలో, ఆందోళనకర పరిస్థితుల్లో స్వీయ రక్షణ కోసమే అయినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా ఖాన్ సార్ వ్యక్తిగత భద్రతా సిబ్బందికి చెందిన కొందరు గాల్లోకి కాల్పులు జరిపినట్లు వీడియో ఆధారాలు లభించినట్లు, పోలీసులు ఇద్దరు గార్డులను అరెస్ట్ చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇరు పక్షాలకు సంబంధించిన అంశాలను చట్టపరంగా విచారిస్తున్నామని, కేసులో పూర్తి నిజానిజాలు కోర్టు విచారణ అనంతరం మాత్రమే తెలుతాయని అధికారులు స్పష్టం చేశారు.

**దాడి కంటే పెద్ద ప్రశ్న – విద్య సేవా? వ్యాపారా?**

ఒకప్పుడు దేశానికి నలంద, విక్రమశిల వంటి గొప్ప విద్యా సంపదను అందించిన బీహార్ గడ్డపై నేడు విద్యా రంగంలో ఇటువంటి అనాగరిక ఘటనలు చోటుచేసుకోవడం సమాజ గమనాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ ఉదంతంపై స్పందించిన బీహార్ విద్యాశాఖ మంత్రి మిథిలేష్ తివారీ, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కోచింగ్ సంస్థల నియంత్రణ, విద్యార్థుల భద్రత కోసం ఒక కఠినమైన నిర్దిష్ట విధానాన్ని తీసుకురానున్నట్లు ప్రకటించారు. విద్యా రంగంలో చేసిన సేవలకు గాను అధికారికంగా 'ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్ -- బీహార్ 2024' అవార్డు అందుకున్న ఖాన్ సార్, పోటీ పరీక్షల విద్యార్థుల్లో విశేష ఆదరణను సంపాదించుకున్నారు. డిజిటల్ విద్యా రంగంలో ఆయన ప్రభావం కూడా గణనీయంగా పెరిగింది. అయితే, ఈ సంఘటన వ్యక్తులకన్నా పెద్దదైన ఒక ప్రాథమిక ప్రశ్నను సమాజం ముందుంచుతోంది. విద్య అనేది నిరుపేదలకు అందించే పవిత్రమైన సేవా రంగమా? లేక కేవలం వ్యాపార పోటీకి వేదికగా మారుతోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విద్యా రంగంలో పారదర్శకత, నైతిక విలువలు, విద్యార్థి సంక్షేమం మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464



# అగ్రశ్రేణి అభ్యుదయ రచయిత బొల్లిముంత

బొల్లిముంత శివరామకృష్ణ (నవంబరు 27, 1920 – జూన్ 7, 2005) అగ్రశ్రేణి అభ్యుదయ రచయిత, ఉపాధ్యాయుడు, హార్మోనిస్టు, నటుడు, గాయకుడు, కవి, కథారచయిత, నవలాకారుడు, బుర్రకథా, హరికథా రచయిత, జర్నలిస్టు, సినిమా రచయిత, అభ్యుదయ రచయితల సంఘం నాయకుడు, రాజకీయ కార్యకర్త, నిబద్ధత గల కమ్యూనిస్టు నేత. తెలుగు సాహితీ లోకంలో ఆయన నిశ్శబ్ద విప్లవం, మార్క్సిస్టు గాంధీ అని గుర్తింపు పొందారు.

1920 నవంబరు 27వ తేదీన గుంటూరు జిల్లా వేమూరు మండలం, చదలవాడలో మంగమ్మ, అక్కయ్య దంపతులకు జన్మించిన శివ రామకృష్ణ ప్రాథమిక, మాధ్యమిక విద్య తమ స్వగ్రామంలో కొనసాగించి, గుంటూరులో హయ్యర్‌గ్రేడ్ శిక్షణ పూర్తి చేశారు. అక్కడ విద్యార్థి ఉద్యమంతో, ఆ తర్వాత చదలవాడలో ఉద్యోగంలో చేరిన ప్పుడు కమ్యూనిస్టు ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. ఆ రోజుల్లోనే ఆయన 'దేశం ఏమయ్యేట్టు?', 'వ్యక్తి స్వాతంత్ర్యం' వంటి కథలు రాసి ప్రచురించారు.సంస్కృతాన్ని, సంగీతాన్ని స్వయం కృషితో నేర్చుకున్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల పిల్లలకు విద్యాబోధన చేశారు. బొల్లిముంత 16వ ఏట రచించిన ఏటొడ్డు కథ చిత్రాంగి పత్రికలో అచ్చయ్యింది. అది ఆయన తొలిరచన.1936లో మద్రాసు నుండి వెలువడే 'చిత్రాంగి' పత్రికలో తన తొలి కథ 'ఏటొడ్డు' ప్రచురించారు.

1945లో తన ఉపాధ్యాయ వృత్తిని వదలి వ్యవసాయ కార్మిక సంఘం లో చేరి చల్లపల్లి రాజాకి వ్యతిరేకం గా సాగిన భూపోరాటంలో పాల్గొ న్నారు. ఆ పోరాట అనుభవాల తోనే తొలి రాజకీయ నవల మృత్యుం జయులు రాశారు. నగారా అనే పత్రిక నడిపారు. బెంగాల్ కరవుపై బుర్రకథ రాశారు. 'రైతుబిడ్డ' హరికథ రాశారు.

పార్టీ పనులమీద తిరుగుతూ మునగాల పరగణాలోని జగ్గయ్య పేటకు వెళ్ళి రావడం జరుగుతూ ఉండేది. అక్కడే తెలంగాణ పోరాటం గూర్చి వినడం ద్వారా ఉత్తేజితుడైన యువకుడు బొల్లి ముంత ఇరవై ఏడేళ్ళ వయసులో 'మృత్యుంజయులు' నవల రాశారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన 1946–51 మధ్య అర్ధ దశాబ్ద కాలం పాటు తెలంగాణ రైతులు సాయుధులై దోపిడీ వర్గాల మీద తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటులో కవులు, రచయి తలు, కళాకారులు ఎంతోమంది భాగస్వా ములయ్యారు.



1946లో తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమైతే, సదరు పోరాటానికి తొలి అక్షర రూపంగా, ఆ పోరాటం వస్తువుగా 1947లో 'మృత్యుంజయులు' నవల అచ్చయింది. 1947 అక్టోబరు 25న విడుదల చేశారు. తెలంగాణ ప్రాంత స్థితిగతులను సహజంగా, యథాతథంగా చిత్రించిన ఆ నవల విశేష ఆదరణ పొందింది. నైజాం రాజ్యంలో నాటి పరిస్థితుల్ని, దేశముఖులు, పటేళ్ళ ఆగడాల్నీ: సామాన్య ప్రజలు ముఖ్యంగా గ్రామీణ రైతాంగ ప్రజానీకం అనుభవిస్తున్న కష్టాల్నీ, యువకుల్లో తలెత్తుతున్న తిరుగుబాటు ధోరణుల్నీ అక్షరీకరించి; ఇక్కడి ప్రజల్లో చైతన్యాన్నీ, బైటివారిలో సంఘీభావాన్ని రేకెత్తించి. ఉద్యమ దిశగా జనాన్ని సమాయత్తం చేయడం ఆ నవల రచనా నేపథ్యం.

దేశంలో ఇతర ప్రాంతాల్లో రైతులు పంటలు పండించు కున్నందుకు శిస్తులు చెల్లిస్తే, తెలంగాణలో నాడు శిస్తులు కట్టడానికి మాత్రమే పంటలు పడించాల్సిన దుర్భర స్థితిని సహజంగా చిత్రించింది మృత్యుంజయులు నవల. పాలకుల నిరంకుశ పాలనను సహించ లేక, అనుదినం చస్తూ బతకడం కన్నా, భావి తరాల భవిష్యత్తు కోసం చావడానికి సైతం సిద్ధమై, పోరాటంలో నేలకొరిగిన వీరులే మృత్యుంజయులు.

నాటకాల్లో హార్మోనియం వాయించారు. స్త్రీ పాత్రలు ధరించారు. బొల్లిముంత 'ప్రజాపక్షం' మాసపత్రికకు సంపాదకత్వ బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అరసం నిర్మాణంలో ఒకరు. నమ్మిన సిద్ధాంతాల పట్ల జీవిత పర్యంతం నిబద్ధత కలిగిన అభ్యుదయ మానవతావాది బొల్లిముంత జీవితం, వ్యక్తిత్వం, సాహిత్యం తర తరాలకూ స్ఫూర్తిదాయకం. 2005 జూన్ 7న బొల్లిముంత ఈ లోకం వీడి వెళ్ళారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్... 9440595494

# అన్నం అమృతమా?... అణువణువు విషమా?

### నేడు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం

***ప్రతి మనిషి జీవనానికి ఆహారం మూలాధారం. భారతీయ సంస్కృతిలో "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని భావిస్తారు. అయితే నేడు మనం తింటున్న ఆహారం నిజంగా పోషకాహారమా? లేక నెమ్మదిగా శరీరాన్ని కృశింపజేసే విషమా? అనే ప్రశ్న ప్రతి కుటుంబాన్ని వెంటాడుతోంది. కల్తీలు, రసాయన అవశేషాలు, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం, అపరిశుభ్రత, ప్లాస్టిక్ కాలుష్యం వంటి సమస్యలు ఆహార భద్రతను అత్యంత కీలకమైన ప్రజారోగ్య అంశంగా మార్చేశాయి.***

ప్రతి సంవత్సరం జూన్ 7న నిర్వహించే ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం కేవలం ఒక అంతర్జాతీయ కార్యక్రమం కాదు. 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారతదేశానికి ఇది ఒక హెచ్చరిక. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే సురక్షితమైన ఆహారమే మొదటి మెట్టు అని గుర్తు చేసే సందర్భం.

**కడుపు నిండితే సరిపోదు... ఆరోగ్యం కూడా నిలవాలి**

హరిత విప్లవం ద్వారా భారత్ ఆహార కొరతను అధిగమించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తిదారుల్లో ఒకటిగా ఎదిగింది. కానీ ఎక్కువ ఆహారం పండించడంపై చూపిన శ్రద్ధ, నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడంపై చూపలేకపో యింది. నేడు రైతు పండించిన పంట నుంచి వినియోగదారుడి పళ్ళెం వరకు ప్రయాణించే ప్రతి దశలో భద్రతా లోపాలు కనిపిస్తున్నాయి. కేవలం కడుపు నింపే ఆహారం కాదు, ఆరోగ్యాన్ని కాపాడే ఆహారం అందించడం కూడా సమాజం ముందు ఉన్న బాధ్యత.

**నిశ్శబ్ద మహమ్మారిగా మారుతున్న యాంటీబయాటిక్స్**

మనం తినే చికెన్, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల్లో యాంటీబయాటిక్స్ అవశేషాలు పెరుగుతున్నాయన్న ఆందోళనలు వైద్య రంగాన్ని



కలవరపెడుతున్నాయి. పశువులు, కోళ్లలో వేగంగా ఎదుగుదల కోసం లేదా వ్యాధులు నివారించడానికి అధికంగా యాంటీబయాటిక్స్ వాడటం సాధారణమైంది. దీని ఫలితంగా మనుషుల్లో "యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్" అనే ప్రమాదకర పరిస్థితి పెరుగుతోంది. అంటే భవిష్యత్తులో సాధారణ జ్వరానికి, ఇన్‌ఫెక్షన్‌కు ఇచ్చే మందులు కూడా పనిచేయని పరిస్థితి ఏర్పడవచ్చు. ప్రపంచ ఆరోగ్య నిపుణులు దీన్ని రాబోయే దశాబ్దాల్లో అతిపెద్ద ఆరోగ్య సంక్షోభాల్లో ఒకటిగా హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో పంటలపై విచక్షణారహితంగా వాడుతున్న కలుపు నాశకాలు, పురుగుమందులు కూడా ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి.

**ఐదు నిమిషాల్లో భోజనం... కానీ భద్రత ఎక్కడ?**

డిజిటల్ యుగంలో ఆహారపు అలవాట్లు వేగంగా మారుతున్నాయి. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సేవలు లక్షలాది కుటుంబాల దైనందిన జీవితంలో భాగమయ్యాయి.కానీ మనం ఆర్డర్ చేస్తున్న ఆహారం ఏ వంటగదిలో తయారవుతోంది? అక్కడ పరిశుభ్రత ప్రమాణాలు ఎలా ఉన్నాయి? వాడుతున్న నూనెలు ఎన్ని సార్లు తిరిగి ఉపయోగిస్తున్నారు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు చాలా సందర్భాల్లో ఉండవు. ప్రత్యేకించి కేవలం వంట కోసం మాత్రమే పనిచేసే క్లౌడ్ కిచెన్లపై సమర్థవంతమైన పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

**ప్లాస్టిక్‌లో ప్యాక్ అవుతున్న ప్రమాదం**

మన దేశంలో వేడి ఆహారాన్ని నేరుగా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ డబ్బాల్లో ప్యాక్ చేయడం సాధారణ దృశ్యం. వేడి తగలగానే ప్లాస్టిక్‌లోని కొన్ని రసాయనాలు ఆహారంలో కలిసే ప్రమాదం ఉంది. దీర్ఘకాలంలో ఇవి హార్మోన్ల అసమతుల్యత, సంతానోత్పత్తి సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్లకు కూడా కారణమయ్యే అవకాశాలు ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆహార భద్రత అంటే కేవలం కల్తీలు లేకపోవడం మాత్రమే కాదు; ఆహారం నిల్వ, రవాణా, ప్యాకేజింగ్ కూడా అంతే ముఖ్యమైన అంశాలు.

**వీధి ఆహారం – రుచికి తోడు ప్రమాదమా?**

భారతదేశంలో కోట్లాది మంది ప్రజలు రోజూ వీధి ఆహారంపై ఆధారపడుతున్నారు. అయితే పరిశుభ్రమైన నీరు, సరైన నిల్వ విధానాలు, శుభ్రత ప్రమాణాలు లేకపోవడం వల్ల అనేక అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయి. టైఫాయిడ్, కలరా, గ్యాస్ట్రో ఎంటరైటిస్ వంటి వ్యాధులకు కలుషిత ఆహారం, నీరే ప్రధాన కారణాలు. మరోవైపు సరైన శీతలీకరణ వ్యవస్థలు లేకపోవడంతో దేశంలో ఉత్పత్తి అయ్యే ఆహారంలో గణనీయమైన భాగం వినియోగదారుల వరకు చేరకముందే పాడవుతోంది.

**పోషకాహారం ఉన్నా ప్రయోజనం లేకపోవచ్చు**

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కలుషిత ఆహారం కారణంగా అనారోగ్యానికి గురవుతున్నారు. భారతదేశంలో చిన్నారుల్లో పోషకాహార లోపానికి కేవలం ఆహార కొరత మాత్రమే కారణం కాదు. తరచూ వచ్చే విరేచనాలు, ఆహార సంబంధిత ఇన్‌ఫెక్షన్లు కూడా శరీరం పోషకాలను గ్రహించకుండా అడ్డుకుంటున్నాయి. అంటే సురక్షితం కాని ఆహారం, పోషకాహారాన్ని కూడా నిరుపయోగంగా మార్చేస్తోంది.

**నాలుగు స్తంభాలపై నిలవాల్సిన ఆహార భద్రత**

ఈ సమస్యకు పరిష్కారం ఒకే శాఖ లేదా ఒకే సంస్థ చేతిలో లేదు. ప్రభుత్వం, ఆహార నియంత్రణ సంస్థలు కఠిన తనిఖీలు, ఆధునిక ప్రయోగశాలలు, వేగవంతమైన శిక్షా విధానాలను అమలు చేయాలి. రైతాంగం, పశుసంవర్ధక రంగం రసాయనాలు, యాంటీబయాటిక్స్‌పై ఆధారపడే విధానాలను తగ్గించాలి. ఆన్‌లైన్ డెలివరీ సంస్థలు, వ్యాపారులు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి. వినియోగదారులు కూడా ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ గుర్తింపు, గడువు తేదీలు పరిశీలించడం, వేడి ఆహారానికి ప్లాస్టిక్ వినియోగాన్ని నిరాకరించడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలి.

**సురక్షిత ఆహారం:**
హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా

భారతదేశం ఆర్థికంగా ఎంత అభివృద్ధి చెందినా, ప్రజల ఆరోగ్యం క్షీణిస్తే ఆ అభివృద్ధికి అర్థం ఉండదు. కలుషిత ఆహారం వల్ల దేశ ఉత్పాదకత, వైద్య వ్యయం, మానవ వనరుల నాణ్యతపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆహార భద్రత అనేది ప్రయోగశాలల్లో జరిగే పరీక్షలకే పరిమితమైన అంశం కాదు. అది పొలంలో విత్తనం నాటిన క్షణం నుంచి మొదలై, పంట కోత, నిల్వ, రవాణా, ప్రాసెసింగ్, మార్కెటింగ్, వంటగది మీదుగా మన పళ్ళెం వరకు సాగే నిరంతర బాధ్యత. ఈ ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా మనం గుర్తుంచుకోవాల్సిన ఒకే ఒక్క సత్యం.. సురక్షితమైన ఆహారం లేకుండా ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం కాదు. ఆరోగ్యవంతమైన సమాజం లేకుండా అభివృద్ధి చెందిన భారతదేశం అసాధ్యం. "సురక్షిత ఆహారం ప్రతి పౌరుడి హక్కు... దానిని కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యత."

కాలగిరి శ్రీనివాస్ రెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్
సెల్ 9010128884
Email:
ksreddy1409@gmail.com



## రేపటి ఉదయం.. ఎవరి కోసం?

ప్రపంచం నేడు అపూర్వమైన మార్పుల దశలో ప్రయాణిస్తోంది. కృత్రిమ మేధస్సు, డిజిటల్ విప్లవం, పారిశ్రామిక విస్తరణ, గ్లోబల్ పెట్టుబడులు వంటి అంశాలు అభివృద్ధికి కొత్త నిర్వచనాలను సృష్టిస్తున్నాయి. ఒకవైపు సాంకేతికత మానవ జీవితాన్ని మరింత సౌకర్యవంతం చేస్తుండగా, మరోవైపు పెరుగుతున్న జీవన వ్యయం, ఉపాధి అస్థిరత, ఆర్థిక అసమానతలు సామాన్య ప్రజల భవిష్యత్తుపై ఆందోళనలను పెంచుతున్నాయి. అంతర్జాతీయ కార్మిక సంస్థ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు విడుదల చేస్తున్న నివేదికలు ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గాల కొనుగోలు శక్తి తగ్గుతున్నదని, యువతలో ఉపాధి అవకాశాలు ఆశించిన స్థాయిలో పెరగడం లేదని సూచిస్తున్నాయి. అభివృద్ధి ఫలాలు నిజంగా అందరికీ అందుతున్నాయా? లేక కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయా? అనే ప్రశ్న మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.

**పెట్టుబడుల జోరు.. పంపిణీలో తేడాల బేరీజు**

ప్రస్తుత ప్రపంచ ఆర్థిక విధానాలపై ప్రధానంగా రెండు దృక్పథాలు కనిపిస్తున్నాయి. మొదటి వర్గం ప్రకారం, భారీ పరిశ్రమలు, డిజిటల్ మౌలిక వసతులు, విదేశీ పెట్టుబడులు, సరళీకృత ఆర్థిక విధానాల ద్వారానే దేశాలు వేగంగా అభివృద్ధి చెందగలవు. సంపద సృష్టి పెరిగిన కొద్దీ దాని ప్రయోజనాలు క్రమంగా సమాజంలోని అన్ని వర్గాలకు చేరుతాయని వారు విశ్వసిస్తున్నారు. అయితే మరోవైపు సామాజిక విశ్లేషకులు, ఆర్థిక నిపుణులు, పౌర సమాజ ప్రతినిధులు భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వారి వాదన ప్రకారం సంపద సృష్టి జరుగుతున్నప్పటికీ, ఆ సంపద పంపిణీ సమానంగా జరగడం లేదు. ప్రపంచ అసమానతలపై వివిధ అధ్యయనాలు, నివేదికలు ప్రపంచ సంపదలో గణనీయమైన భాగం పరిమిత శాతం ప్రజల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని సూచిస్తున్నాయి. ఈ పరిస్థితి సామాజిక అసంతృప్తికి, అవకాశాల అసమానతకు, ఆర్థిక అస్థిరతకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇరుపక్షాల వాదనల్లోనూ కొంత వాస్తవం ఉన్నందున, అభివృద్ధి, సామాజిక న్యాయం మధ్య సమతుల్యత సాధించడం ప్రభుత్వాల ముందున్న ప్రధాన సవాలుగా మారింది.


జీడీపీ అంకెలు.. దైనందిన బతుకుపోరాట వాస్తవాలు

బడ్జెట్ అంకెలు, జీడీపీ వృద్ధి శాతాలు, పెట్టుబడి గణాంకాలు తరచూ వార్తల్లో కనిపిస్తుంటాయి. కానీ వాటి వెనుక ఒక సాధారణ మనిషి జీవితం దాగి ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలు, విద్యా వ్యయాలు, వైద్య ఖర్చులు, గృహ నిర్వహణ భారాలు మధ్యతరగతి, శ్రామిక వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. స్థిర ఆదాయం కలిగిన కుటుంబాలు తమ పొదుపులను క్రమంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అనేక కుటుంబాలు అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది. ముఖ్యంగా యువతలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలు పెరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ కొత్త అవకాశాలు పుడుతున్నప్పటికీ, సంప్రదాయ ఉద్యోగాలు మార్పులకు గురవుతున్నాయి. నైపుణ్యాల నవీకరణ అవసరం పెరుగుతోంది. ఈ మార్పులకు అనుగుణంగా అందరూ ప్రయాణించలేకపోతే సామాజిక అంతరాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. అందుకే అభివృద్ధిని కేవలం ఆర్థిక సూచికలతో కాకుండా, ప్రజల జీవన నాణ్యతతో కొలవాల్సిన అవసరం ఉంది.

**ఉదయించే సూర్యుడు.. సమసమాజ శ్రేయస్సు కోసం**

పరిశ్రమలు, విధాన నిర్ణేతలు, విద్యాసంస్థలు, పౌర సమాజం, మేధావులు, ప్రజలందరూ కలిసి నిర్మించే భవిష్యత్తులోనే ఆ సమాధానం దాగి ఉంది. నిజమైన అభివృద్ధి అంటే కొద్దిమంది సంపద పెరగడం కాదు, ప్రతి కుటుంబంలో ఆశ పెరగడం. ప్రతి యువకుడికి అవకాశం దక్కడం. ప్రతి కార్మికుడికి గౌరవప్రదమైన జీవనం లభించడం. ప్రతి పౌరుడికి భద్రత, నమ్మకం, భవిష్యత్తుపై ఆశ కలగడం. చీకటిని చీల్చుకుంటూ వచ్చే రేపటి ఉదయం నిజంగా అందరి కోసం ఉదయించాలంటే, అభివృద్ధి, సమానత్వం ఒకే దారిలో నడవాలి. అప్పుడే సమాజం స్థిరత్వాన్ని, దేశం సుస్థిర పురోగతిని, ప్రజలు గౌరవప్రదమైన జీవితాన్ని అనుభవించగలుగుతారు.

ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9440287170





# మరో లవ్ స్టోరీ
# దివానా

హర్షిత్, స్నేహ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'దీవాన' శ్రీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'చచ్చేంత ప్రేమ లేకపోతే అది లవ్వే కాదు..', 'ఎంతగొప్ప లవ్‌స్టోరీ అయినా..వన్‌సైడ్ లవ్‌తోనే మొదలవుతుంది' అనే డైలాగులు యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి.

# మీరే నా సర్వస్వం .. సార్






**భారతీరాజాను తలచకుంటూ రాధిక ఉద్వేగం దిగ్గజ దర్శకుడు భారతీరాజాతో నటి రాధికకు విడదీయరాని అనుబంధం ఉంది. భారతీరాజాను తన గురువుగా భావించే రాధిక సందర్భం వచ్చినప్పుడల్లా ఆయనపై ఉన్న అభిమానాన్ని వెల్లడిస్తూనే ఉంటారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నానంటూ తాజాగా వరుస పోస్టులు పెట్టారు. ఆయనతో దిగిన ఫొటోలను పంచుకున్నారు. 'మీరే నా సర్వస్వం..' అని రాసుకొచ్చారు. ఆయన లేరని తెలిసి తన హృదయం ముక్కలైందన్నారు. నన్ను తీర్చిదిద్దిన వ్యక్తులు ఇద్దరు. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం వాళ్లే. ఒకరు నా తల్లి, మరొకరు నా గురువు భారతీరాజా...**

ఒక్క ఏడాదిలోనే వీళ్లిద్దరినీ నేను కోల్పోయాను. ఈ వేదనను మాటల్లో వివరించలేకపోతున్నాను. ఏం చెప్పాలో కూడా అర్థం కావడం లేదు. హృదయం బరువెక్కింది. నా బాధను అర్థం చేసుకుని, నాతో పాటు నిలబడి, అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ నేను తలవంచి నమస్కరిస్తున్నాను. వారి జ్ఞాపకాలు, వారు నాకు నేర్పిన జీవిత పాఠాలు నాతో ప్రయాణి స్తూనే ఉంటాయని రాసుకొచ్చారు. ఇక సినీ వేడుకల్లో భారతీరాజా అంటే తనకు ఎంత ఇష్టమో చెప్పిన వీడియోను ఆమె పంచుకున్నారు. 'భారతీరాజా సర్..మీరే నా సర్వసం. మీఆత్మకు శాంతి చేకూరాలి' అని క్యాప్షన్‌పెట్టారు.రాధికను ఇండస్ట్రీకి పరిచయం చేసింది భారతీరాజానే. 1977లో వచ్చిన తమిళ మూవీ '16 వయథినిలే'తో దర్శకుడిగా మారిన ఆయన తన రెండో సినిమా 'కిళక్కే పొగమ్ రైల్'తో రాధికను నటిగా కోలీవుడ్‌కు పరిచయం చేశారు.ఆసినిమా హిట్ కావడంతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఆమెను స్టార్ హీరోయిన్‌గా తీర్చిదిద్దిన గురువుగా భారతీరాజాపై రాధికకు అపారమైన గౌరవం ఉంది. ఇటీవల కూడా రాధిక ఆయన్ని కలవగా..ఆమె నటించిన 'తాయ్‌కిళవి'కి నేషనల్ అవార్డు వస్తుందని ప్రోత్సహించారు. 'వస్తే మీ పాదాల దగ్గర పెడతాను' అని ఆమె తన గురు వుపై ఉన్న గౌరవాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం రాధిక పోస్టులు వైరల్ అవుతున్నాయి.

# దురంధర్ బాగా నచ్చింది..
## పవన్ కళ్యాణ్



**ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'ధురంధర్'పై ఇప్పటికే సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా దీని ఫ్యాన్స్ లిస్ట్‌లో అగ్ర కథానాయకుడు పవన్ చేరారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన'ధురంధర్', 'బారాముల్లా' చిత్రాల గురించి మాట్లాడారు. 'ధురంధర్' మొదటి భాగం తనకు నచ్చిందని పవన్ చెప్పారు.**

కథను చాలా ధైర్యంగా చూపించారని అన్నారు. దర్శకుడు ఇలాంటి గొప్ప కథను తెరకెక్కించిన విధానం ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా మేకింగ్ స్టైల్ బాగుందని ప్రశంసించారు. తాను బిజీగా ఉండడం వల్ల 'ధురంధర్ 2' చూడలేకపోయినట్లు వెల్లడించారు. ఇక తనకు హారర్ జానర్ సినిమాలంటే ఇష్టమని తెలిపిన పవన్ 'బారాముల్లా' గురించి ప్రస్తావించారు. 1980ల చివర్లో తాను షూటింగ్‌ల కోసం శ్రీనగర్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్నారు. 'నాకు హారర్ సినిమాలు చూడడం అంటే ఆసక్తి. అవి మన మనసును కథలో పూర్తిగా లీనం చేస్తాయి. నాకు నిద్ర రానప్పుడు ఏదైనా హారర్ సినిమా చూస్తాను. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కిన 'బారాముల్లా' నాకు పాత జ్ఞాపకాలను గుర్తుచేసింది. నేను 1987-1989లో షూటింగ్‌ల కోసం కశ్మీర్ వెళ్తుండేవాడిని. అప్పుడే అక్కడ గందరగోళాన్ని స్వయంగా చూశాను. కశ్మీరీ పండిట్లు పడిన బాధలను గమనించాను. ఎవరైనా గెట్‌అవుట్.. ఇక్కడినుంచి వెళ్లిపోండి అంటే నాకు నచ్చదు. దాన్ని భరించడం చాలా కష్టం. బహుశా 'బారాముల్లా'లో ఉన్న ఆ భావోద్వేగమే నాకు సినిమా నచ్చేలా చేసిందేమో' అని చెప్పారు.



# సింగీతం..దర్శక భీష్మాచార్యులు
## సింగ్ గీతం విజయం సాధించాలన్న చిరంజీవి



తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం శ్రీనివాసరావు భీష్మాచార్యుడని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు ప్రయోగాత్మకంగా తెరకెక్కించిన చిత్రం 'సింగ్ గీతం' . నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించారు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురా నుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. సింగీతం శ్రీనివాసరావు.. తెలుగు సినిమా పరిశ్రమకు ఆస్తి, ఒక నిధి. దర్శకుడిగా ఎన్నో విజయవం తమైన చిత్రాలు అందించడమే కాకుండా, ఎంతోమంది కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గదర్శకుడ య్యారు. అలాంటి మహోన్నత వ్యక్తి దర్శక త్వంలో రూపొందిన 'సింగ్ గీతం' ఈనెల 12న విడుదల కానుంది. ఇది ఇండియన్ సినిమాలో మరొక మైలురాయిగా నిలవాలని, పెద్ద విజయం సాధించాలని నేను మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అలాగే ఇలాంటి పెద్దలను గౌరవిస్తూ, వారి అనుభవాన్ని కొత్తతరానికి అందించే ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత నాగ్ అశ్విన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అయాన్, అహల్య, శాలిని ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'సింగ్‌గీతం'. ఇది ఓ గ్రామంలోని ప్రజలకు ఎదురైన వింత సమస్య చుట్టూ తిరిగే కథ. కొన్ని అనూహ్య పరిణామాల తర్వాత ఆ ఊరి వాసుల సాధారణ మాటలన్నీ పాటలుగా మారిపోతాయి. ఇలాంటి సీనియర్ దర్శకులను గౌరవిస్తూ, వారి అపారమైన అనుభవాన్ని కొత్త తరానికి అందించాలనే అద్భుతమైన ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ నిర్మాత నాగ్ అశ్విన్‌ను చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు.



# న్యూస్ ప్రజెంటర్ నుండి ...
## ఇరుముడితో అదృష్టం వెతుక్కుంటున్న భవానీ శంకర్



**న్యూస్ ప్రజెంటర్ నుండి హీరోయిన్‌గా ఛేంజైన చెన్నై పొన్ను ప్రియా భవానీ శంకర్ అనతికాలంలోనే యాటకెస్ట్రగా**
ఐడెంటిటీని దక్కించుకుంది. సపోర్టింగ్ రోల్స్ చేసుకుంటూ.. సెల్ఫ్ మేడ్ హీరోయిన్‌గా మేకోవర్ అయ్యింది. కోలీవుడ్‌లో ప్రూవ్ చేసుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్‌లో మాత్రం సక్సెస్ కోసం స్ట్రగుల్ ఫేస్ చేస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు చేసిన త్రీ మూవీస్ ప్లాప్సే. సంతోష్ శోభన్ హీరోగా తెరకెక్కిన కళ్యాణం కమనీయంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది ప్రియా భవానీ శంకర్. కానీ ఈ సినిమా వచ్చి పోయిన విషయం తెలియదు ఆడియన్స్‌కు. కానీ దూత వెబ్ సిరీతో చేరువైంది. ఇందులో నాగ చైతన్య భార్యగా కరెప్టెడ్ జర్నలిస్ట్‌గా నటించింది. ఈ సిరీస్.. గోపీచంద్‌తో భీమ, సత్య దేవ్ జీబ్రాలో నటించే తెచ్చిపెట్టింది కానీ, ఈరెండు బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడటంతో టీటౌన్‌లో అవకాశాలు తగ్గాయి. కోలీవుడ్ ఆఫర్స్‌తో కాలం నెట్టుకొస్తున్న ప్రియాకు.. మరొక ఛాన్స్ ఇస్తోంది టాలీవుడ్ . శివ నిర్వాణ- రవితేజ కాంబోలో తెరకెక్కుతోన్న ఇరుముడిలో నటిస్తోంది. రవితేజకు భార్యగా కావేరి పాత్రలో కనిపించబోతుంది. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఫిల్మ్. షూటింగ్ కంప్లీట్ కావడంతో సెట్స్‌లోని పిక్స్ సోషల్ మీడియాలో పంచుకుంది ప్రియ. అలాగే దూత సీక్వెల్‌లోనూ కంటిన్యూ కాబోతుంది. రీసెంట్లీ ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ప్రియా ఎలాప్స్ పట్టించుకోకుండా టాలీవుడ్ ఆఫర్స్ ఇస్తోంది.. మరీ మేడమ్ వాటిని సద్వినియోగం చేసుకుంటుందో లేదో.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published fromPLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737